Reg. No. 1118.
31634
Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.
Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. ★ ANDHRA PATRIKA, MADRAS, WEDNESDAY, 28-10-42 ★ No. 189

అట్లాంటికు చార్టరు మానవకోటికంతా వర్తిస్తుంది

విల్కీ ప్రకటనపై రూజువెల్టు వ్యాఖ్య

భారతసమస్యపట్ల అమెరికా శ్రద్ధ - కార్డెలుహల్ ప్రకటన

బడాయిలు ప్రగల్భాలు పనికిరావని విల్కీ హెచ్చరిక

వాషింగ్టన్, అక్టోబరు 27:—

విల్కీగారి ప్రసంగాన్నిగురించి మీ అభిప్రాయం ఏమని రూజ్వెల్టు అధ్యక్షుని అడిగితే 'ఒక బండెడు వుపన్యాసాల్లో ఒక్క వాగ్వాదమైనా లేదు' అని ఒక సామెతతో తమ వ్యాఖ్యానం ముగించారు.

అట్లాంటికు ఛార్టరు మానవకోటి కందరకూ వర్తిస్తుంది

'అట్లాంటిక్ ఛార్టరు' అనటంవల్ల ఆ చార్టరు కేవలం అట్లాంటికు సముద్రప్రాంతానికే వర్తిస్తుందిగాని, తక్కిన దేశాలకు వర్తించదని తాము సందర్శించిన కొన్ని దేశాలవారు చెప్పినట్లు విల్కీగారు ప్రకటించారని ఒక విలేఖరి అనగా "అట్లాంటికు ఛార్టరు మానవకోటి కంతకూ వర్తిస్తుంది" అని రూజ్వెల్టు అధ్యక్షుడన్నాడు.

సాలమను యుద్ధం

సాలమనుయుద్ధాన్ని గురించి ఇదివరకు వచ్చిన వార్తలకంటె ఎక్కువ చెప్పవలసిందేమీ లేదనీ, గొప్పయుద్ధం అక్కడ జరుగుతున్నదనీ, దాని పర్యవసానం ఇంకా తేలలేదనీ రూజ్వెల్టుగారన్నారు.

కార్డల్ హుల్‌గారి సమాధానాలు

వాషింగటను, అక్టోబరు 27:—

సెంట్రల్ విల్కీగారు తమ ప్రకటనలో భారతదేశాన్ని గురించి సూచనలు చేయటం చేత, నేడు పత్రికావిలేఖరులు అమెరికా సం॥ రా॥ కార్యదర్శి కార్డెలు హుల్‌గారిని కొన్నిప్రశ్న లడిగారు.

బ్రిటిషు, భారతదేశాలమధ్య జరుగుతూవుండే వ్యవహారాలను గురించి అమెరికా సం॥ రా॥ ప్రభుత్వం శ్రద్ధవహించి వున్నదనీ, స్థితిగతులను జాగ్రత్తగా పరిశీలిస్తూ ఇంతకంటె ఎక్కువశ్రద్ధ వహించటానికి అవకాశాలకొరకై కనిపెట్టుకొని చూస్తున్నదనీ హుల్ గారు అన్నారు.

భారతదేశంవిషయంలో అమెరికా అవలంబిస్తూన్న విధానాన్నిగురించి విల్కీగారి వ్యాఖ్యానానికి మీ రేమిసమాధానం చెబుతారు అని అడగ్గా, విల్కీగారి అభిప్రాయంపైన గాని, మరెవ్వరి అభిప్రాయంపైన గాని తాము వ్యాఖ్యానంచెయ్యటం లేదనీఅంటూ, ఇండియా విషయమై అమెరికా సం॥ రా॥ పైఖరిని గురించి తా మిదివరకు చెప్పినదానికంటె ఎక్కువ యేమీ చెప్పవలసింది లేదనీ, ఇండియా సమస్యను గురించి అమెరికనులు కొందరు ప్రతిరోజూ ఏదో కొంత చెప్పుతూ వున్నప్పటికి సం. రా. ప్రభుత్వంవారు తమ పైఖరి యేమిటో యిదివరకే విశదంచేశా రన్నారు.

తాము స్టేటు డిపార్టుమెంటులో వుండగా అభివృద్ధిసూచకమైన విధానాన్ని తాము ప్రబోధిస్తూ, అవలంబిస్తూ వచ్చామనీ, యికముందుకూడా ఆవిధానాన్ని అవలంబించగలననీ, పరిస్థితులు బయట తెలిసినకొద్దీ, స్టేటు డిపార్టుమెంటుయొక్క విధానంపైన విమర్శ తగ్గిపోగలదనీ చెప్పారు.

విల్కీ ప్రకటన

న్యూయార్కు, అక్టోబరు 27:—

వెండెల్ విల్కీగారు గావించిన బ్రాడ్‌కాస్టు ప్రకటనలో కడపట ఇట్లుచెప్పిరి:—

శాంతి ప్రణాళిక

"జపానునూ, జర్మనీని యుద్ధంలో వోడించినంతమాత్రాన ప్రపంచసమస్యలు పరిష్కారంకావు. శత్రుసంహారానికే కాక, కొత్త ప్రపంచ నిర్మాణానికికూడా మనం కష్టాలను లెక్కించక పాటుపడవలసి వున్నది. శాంతిని సాధించటానికి మనం మూడు ముఖ్యమైన విధులను నిర్వర్తించాలి: యావత్ప్రపంచ దృష్టితో మనం శాంతి ప్రణాళికను తయారుచేయాలి. రెండవది. యావత్ప్రపంచమూ ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాలను బడయాలి. మూడవది, ప్రపంచానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టటంలోనూ, శాంతిని కాపాడటంలోనూ అమెరికా చైతన్యయుతమైన నిర్మాణవిధానం అవలంబించాలి.

వగల్భాలు పనికిరావు

"మన బడాయిలు, మన ప్రగల్భాలు ఆసియాఖండంలో ఏమీ పనిచేయడంలేదు. రష్యా, చైనా, సమీప ప్రాచ్యదేశాలలోని స్త్రీపురుషులు తమ సహజశక్తిసామర్థ్యాలు తెలియనివారు కారు. ప్రపంచభవిష్యత్సిద్ధి మస్యాపరిష్కారం చాలావరకు తమచేతులలో వున్నదని వారు గ్రహించగలుగుతున్నారు. ఈ మహోద్యమంలో యునైటెడ్ స్టేట్సు భాగస్వాములు కావలెనని వారు ఆశిస్తున్నారు. పాశ్చాత్యుల ఆర్థిక అక్రమాలుగానీ, ప్రాచ్యుల రాజకీయ దుర్విధానాలుగానీ లేవట్టి నూతనమానవసంఘాన్ని నిర్మాణంచేయటానికి మనంకూడా వారితో చేతులు కలపవలెనని వారుకోరుతున్నారు."

యుద్ధతంత్ర విమర్శ అవసరం

"సైనికశాఖకు చెందని ప్రముఖులూ, ప్రభుత్వానికి చెందనివారూ యుద్ధ నిర్వహణను గురించి సూచనలు, సలహాలు చేయరాదనేభావం గొప్ప పొరబాటు" అని విల్కీగారు ప్రకటించారు. ప్రజాభిప్రాయం అనేది ప్రజాస్వామ్య విధానంయొక్క మహత్తరమైన ఆయుధం. స్వేచ్ఛతోను, నిష్కాపట్యంతోను నెలవడే ఇట్టి ప్రజాభిప్రాయానికి సైనికప్రవీణులు గాని, మన నాయకులు గాని గురి చేయబడటం చాలా అవసరం. మనమూ, మన మిత్రరాజ్యాల వారమూ కలిసి ఐరోపాలో రెండవరంగం ప్రారంభించటం అవసరమని మరొకమారు తెల్పుతున్నాను."

తారతమ్యం పనికిరాదు

మన మిత్రరాజ్యాలవారిలో తరతమ భేదం ఎన్నటం మనం విడనాడాలి. మిత్రరాజ్యాలలో ఒకరు ఎక్కువా లేదు, ఒకరు తక్కువా లేదు. అందరూ సమానులే. మన మిత్ర దేశాల కన్నిటికి మన ప్రతినిధులుగా నిజంగా ప్రతిభా, పేరుప్రతిష్ఠలు గలవారినీ, అధ్యక్షుడికి సత్యాన్ని మరుగుపరచకుండా చెప్పగలట్టివారినే పంపించాలి."

(4 వ పేజి చూడుడు)



ఖాను అబ్దుల్ గఫూరుఖాను అరెస్టు

జెయిలులో రెడ్‌షర్టు వాలంటీరు మరణం

పెషావరు, అక్టోబరు 27:—

సరిహద్దురాష్ట్రం గాంధి అనబడే ఖాను అబ్దులు గఫూరుఖానుగారిని మర్దనుజిల్లాలోకి రాగూడదని జిల్లా మేజస్ట్రేటు వుత్తరువు చేశాడు. ఖానుగారు యీవాళ మర్దను వెళుతూవుంటే ఖానుగారిని అరెస్టుచేశారని సరిహద్దురాష్ట్రం దొరతనంవారు ప్రకటించారు.

వలంటీరుమరణము-

ఈవాళ సాయంకాలం పెషావరు డిప్యూటీ కమిషనరు యీలాగు వక్రప్రకటన చేశాడు.—

"ఇస్మాయిలు గ్రామస్థుడైన వక రెడుషర్టు వలంటీరు యీవాళ ప్రొద్దున్న పెషావరులో సెమన్సుకోర్టువద్ద పికెటింగుచేశాడు. అతనిని పోలీసువారు జయిలులో పెట్టారు. అత డక్కడ చనిపోయినాడు. డాక్టరులు శవమును పరీక్షించారు. 'ఇతనికి ప్లీహం (స్ప్లీను) చాలా పెద్దదయింది. అది పగిలింది. దానివల్లను, అదటు (షాకు) వల్లను, రక్తస్రావము (హెమొరేజి) వల్లను యితడు చనిపోయాడు. ప్లీహంతూకము మామూలుగా 6 అవున్సులు వుంటుంది. యితని ప్లీహం 17 అవున్సులు వుంటుంది.' అని డాక్టరులు సర్టిఫికెటు యిచ్చారు. ముసలివారినీ, జబ్బుగా వున్నవారినిన్ని బలహీనులనున్ను పికెటింగుకు పంపగూడదని నే నిదివరకే రెడుషర్టు నాయకులతో చెప్పాను. నిన్నను జెయిలులో ఒకవలంటీరుకు మూర్ఛ వచ్చింది. ఇతనికి మూర్ఛరోగంవుంది. జయిలులో మరియొక వలంటీరు పచ్చకామెర్లతో బాధపడుతున్నాడు. ఈ రాష్ట్రంలోని కాంగ్రెసు నాయకులు యిటువంటి వారిని పంపడం న్యాయంకాదు."

సాలమనుయుద్ధంలో నౌకానష్టాలు

జపానుపోటు వివరాలు

న్యూగినీపై విమానదాడులు

వాషింగటను, అక్టోబరు 28:—

గ్వాడాలు కెనారువద్ద అమెరికను విమానాలు ఒక జపాను డిస్ట్రాయరునావపై మరఫిరంగులను కాల్చి దానిని మరి త నష్టపరచెను. అచట ఒక ఆకాశదుర్గవిమానంతో 6 జపాను పోరాటవిమానాలు పోరాడెను. ఒక జపానువిమానం పడగొట్టబడెను ఆకాశదుర్గ విమానం భద్రంగా తిరిగివచ్చెను.

గ్వాడాలు కెనారువద్ద 3 జపాను డిస్ట్రాయరు నావలతో రెండు అమెరికను మైను స్వీపరునావలు (పందుగనులను నీటిలోనుంచి తొలగించు నావలు) పోరాడెను రెండు జపాను డిస్ట్రాయరు నావలు ముంచబడెను.

శత్రువు దాడి

అక్టోబరు 25 తేదీరాత్రి గ్వాడాలుకెనారు వద్ద శత్రుసేనలు కొంచెం ముందుకువచ్చి అమెరికను సైరికవిమానాశ్రయమునకు దక్షిణంగా పోగల్గెను. కాని అమెరికనుసేన తిరిగి శత్రువును నూకకట తరుమగొట్టి యథాపూర్వంగా తమ స్థానములను ఆక్రమించెను.

మరికొన్ని జపానునావల నష్టము

సాలమను దీవులలోని సాంటాక్రూజు దీవులవద్ద 2 జపాను విమానవాహక నావలు చెడగొట్టబడెను. ఒక చిన్న జపాను క్రూయిజరు పూర్తిగా తునలుబడినశకలమైనది. మరొక రెండు జపాను యుద్ధనావలు దెబ్బతిని చెడినవి.

22 జపాను విమానాలు పడగొట్టబడెను.

అమెరికను విమానవాహకనావకు నష్టము

సాంటాక్రూజు దీవివద్ద ఒక అమెరికను విమానవాహక నావ ఎక్కువగా దెబ్బతిని నష్టపడినది. "పోర్టరు" అను అమెరికను నావ ముంచబడెను. మొదటి రెండురోజుల నౌకాయుద్ధంలో పైజెప్పిన నౌకానష్టములు కలిగెను.

జపానువారివి 2 సాధారణ యుద్ధనావలు ముంచబడెను. 3 జపాను యుద్ధనావలు చెడగొట్టబడెను. ఈ మూడింటిలో ఒక పెద్దరకపు జపాను యుద్ధనావకలదు.

టులాగీ దీవివద్ద "సెమినోలు" అను అమెరికనునావ యొకటి అక్టోబరు 25 తేదిని ఒక జపాను డెస్ట్రాయరు నావచే ముంచబడెను. చెడిన నావలను లాగుకొని పోవుట కుపయోగపడే అమెరికను నావ ఇది. టులాగీ దీవివద్దనే ఒక చిన్న అమెరికను గన్‌బోటునావ ముంచబడెను. జపాను డిస్ట్రాయరు నావపై పోస్తాలోని అమెరికను ఫిరంగులు కాల్చబడెను. 3 దెబ్బలు ఆ డెస్ట్రాయరు నావకు తగిలెను.

న్యూగినీపై మిత్రవిమానదాడి

వైరృతి పసిఫిక్కు, అక్టోబరు 28:—

మిత్రవిమానాలు న్యూగినీలోని లాయి మీద బాంబులు వేసెను. టిమారుదీవిలోని (పోర్చుగీసువారి భాగంలో) ఢిల్లి మీద కూడా బాంబులు వేయబడెను.

కిస్కావద్ద జపాను జలాంతర్గాములు

నౌకాశ్రయంమీద 18 టన్నుల అమెరికను బాంబులు

వాషింగ్టను, అక్టోబరు 27:—

అక్టోబరు 3 తేది అమెరికను విమానాలు అలూషియను దీవులలోని కిస్కాపద్దనున్న జపాను జలాంతర్గాముల నౌకాశ్రయముపై 18 టన్నుల బాంబులు వేసెను. జపాను విమానాలు యెదిరించుటకు రాలేదు. కిస్కాపద్ద జపాను జలాంతర్గాములు ఉన్నట్లుగా యిదే మొదటి వార్తగా ప్రకటింపబడెను. కిస్కారేవులో ఒక జలాంతర్గామి అనుబంధనావ మాత్రం ప్రస్తుతం ఉండగలదు.

కిన్వాకు దక్షిణంగా పోరాటం

చైనాకు బ్రిటిష్‌వారొసంగిన సమాన వ్రతిపత్తి

చంకింగు, అక్టోబర్ 27:—

చికియాంగు పరగణా ముఖ్యపట్టణమైన కిన్వా నగరమునుండి జపానుసేనలు దక్షిణంగా దండెత్తివచ్చెను. చైనాసేనలతో కొలది పోరాటం జరిగెను. జపానుసేనలు చెనుకకు తిరిగి కిన్వా నగరములోనికి పారిపోయెను.

స్వీడెను సరిహద్దువరకు రైలుమార్గము

స్టాకుహోం, అక్టోబరు 28:—

నార్వేలోని ఆస్లోనుండి స్వీడెనుసరిహద్దువరకు గల రయిలుమార్గములను జర్మనులు పూర్తిగా ఆక్రమించినట్లు ఒక స్వీడెను పత్రిక ప్రకటించెను.

అమెరికాకు మహాసభ రాయబారం

ఉద్దేశాలగూర్చి సావర్కరు ప్రకటన

బాంబె, అక్టోబరు 27:—

"హిట్లరు అధ్యక్షుడు బ్రిటిషు ప్రభుత్వంమీద తన పలుకుబడిని వినియోగించి ఇండియాకేమో దొరికిస్తాడనే అభిప్రాయంతోగాని, ఆశతోగాని హిందూమహాసభ వారు అమెరికాకు రాయబారం వెళ్లటం లేదనీ, ప్రస్తుతస్థితిలో అమెరికా ఈ విషయంలో సౌక్యం కలిగించుకోడనే హిందూ మహాసభయొక్క అభిప్రాయమనీ, ఈ యుద్ధం స్వాతంత్ర్యంకోసమూ, ప్రజాస్వామ్యం కోసమూ నిర్వహింపబడుతున్నట్టు కాంగ్రెసు అనేకమార్లు పొరబడినప్పటికి, మిత్రరాజ్యాల పైఖరిని హిందూ మహాసభ వారు మొదటినుంచీ చక్కగానే గ్రహించారనీ, సావర్కరుగారు ప్రకటిస్తున్నారు. 'భారతజాతీయాశయాన్ని ఆమోదిస్తేనేగాని సంపూర్ణ యుద్ధప్రయత్నం సాధ్యంకాదని హిందూమహాసభ నమ్మకం. భారత వ్యవహారాల్లో ఇటీవల ఎక్కువ శ్రద్ధచూపుతూవున్న అమెరికనులకు ఈ విషయాన్ని బోధపరచటయే కాకుండా, కాంగ్రెసు ముస్లింలీగులు మాత్రమే ఇండియాకు అంతటికీ ప్రతినిధులు కారనీ, హిందూమహాసభ కోట్లకొలది ప్రజలతరపున మాట్లాడగలదనీ అమెరికనులకు తెలియజెప్పటం కూడా మహాసభ రాయబారంయొక్క వుద్దేశం. మహాసభ ఆమోదం లేనిది ఇండియాలో ఒడంబడిక కుదరటానికి వీల్లేదని ఈ రాయబారం అమెరికను ప్రజలకు విశదంచేస్తుంది" అనిరి.

ప్రభుత్వానికి మెమొరాండం

హిందూమహాసభ తరపున అమెరికా సం. రా.లకు రాయబారం వెళ్లటానికి తగిన సౌకర్యాలను కలిగించవలసినదిగా డాక్టర్ మూంజీగారు ప్రభుత్వంవారికి వ్రాసివున్నారు అమెరికాలో పర్యటనను గురించి ఇంతవరకేమీ కార్యక్రమం నిర్ణయంకాలేదు. ఈ పర్యటన విషయమై డా. మూంజీ గారు మొదట సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయి గారిని చూస్తారు

లీగు-కాంగ్రెసు

సమాధానానికి షరతులు

ముస్లింలీగు కార్యవర్గ సభకు తీర్మానం

న్యూఢిల్లీ, అక్టోబరు 27:—

నవంబరులో జరుగనున్న ముస్లింలీగు సమావేశానికి లారీ సాహేబు, డా॥ జాఫ్రి గార్లు ఒక తీర్మానాన్ని పంపించారు. యుద్ధంముగిసేవరకూ తాత్కాలిక సంయుక్త ప్రభుత్వాన్ని నిర్మించి, ఆ ప్రభుత్వానికి వెంటనే సంపూర్ణాధికారం వొప్పగించవలసినదిగా కోరే కోర్కెను సక్రమమైన అన్ని విధాలా ముస్లింలీగు బలపరుస్తుంది అనిన్నీ, ఐతే ఇందుకు కాంగ్రెసుమాత్రం ముందుగా ముస్లిముల స్వయం నిర్ణయ సూత్రాన్ని ఆమోదించి, యుద్ధానంతరం పాకిస్థానును గురించి ముస్లింప్రజానిర్ణయానికి కట్టువడేట్టు ఒప్పందం చేయవలెననీ, ఈ షరతులను లీగు అధ్యక్షుడు గాంధిగారికి అందజేయవలెననీ ఈ తీర్మానంయొక్క సారాంశం.

అసాముపై జపాను విమానదాడి వివరాలు

అమెరికా సైనికాధికారుల ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 28:—

న్యూఢిల్లీ యందలి అమెరికా సం॥ రా॥ ల సైనిక ప్రధానకార్యాలయమువారు అధికారరీత్యా ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

అక్టోబరు 25 వ తేదీ మధ్యాహ్నము ఫైటర్లు, బాంబర్లతోకూడిన ఒక బలీయమగు జపానువిమానదళము అసాము ఈశాన్య భాగమునున్న డిబ్రుఘర్ ప్రాంతములో అమెరికను విమానాశ్రయములపై దాడి గావించెను. జపాను విమానములు 14 వేల అడుగులఎత్తునకు వచ్చెను. మనఫైటరులు వెంటనే వాని నడ్డగించి, రెండు జపానీసు విమానములను కూల్చెను. మన విమానములలో నొకటి కూల్చబడెను. శత్రు విమానములో నొకటి చొచ్చుకొనివచ్చి, విమానాశ్రయములపై బాంబులువేసి మరమ్మతులకై భూమిపైనున్న కొన్ని రవాణా విమానములను నాశముచేసెను, లేదా చెడగొట్టెను.

నష్టములవివరము

ఒక అమెరికను విమానశాఖాధికారియు, ఒక బ్రిటిష్ పౌరుడును చనిపోయిరి. 5 గురు అమెరికనులకు గాయములు తగిలెను. కొన్ని భవనములపై బాంబులుపడి, కొంత నష్టము కలిగినను శత్రువిమానములు వెళ్లినట్లు హెచ్చరిక జరుగగానే సివిలియను పనివారు తమ మామూలు పనులలోచేరి, ఇదివరకు ప్రకటింపబడినట్లు చాల ధైర్యసాహసములతో ప్రవర్తించిరి.

26 వ తేది దాడి

అక్టోబరు 26 తేదీ ఉదయము 10 గంటలకు పరిశీలనార్థము వచ్చిన ఒక శత్రువిమానము అసాము ఈశాన్యమునపడగొట్టబడెను. ఆనాడే మధ్యాహ్నసమయమున పరిశీలనార్థమై కొన్ని జపానీసు విమానములను, వానికి తోడుగా కొన్ని జపానీసు ఫైటర్లను వచ్చి గతదినము బాంబు చేయబడియుండిన అసాము విమానాశ్రయముపై దాడి గావించెను. ఈ దాడివలన కలిగిన నష్టము స్వల్పము.

ఒక వైమానికుని ప్రశంస

ఈ దాడిలో నొకానొక సమయమున అమెరికను వైమానికుడు తన్లీ సెంటు ఎడ్వర్డు నాల్ మేయరు ఒక్కడే శత్రు ఫైటరు దళమంతటినైనను దాడిగావించి ఒక జపానీసు విమానమును కూల్చగలిగెను. నాల్ మేయరుకు గాని, ఆతని విమానమునకు గాని యెట్టినష్టం కలుగలేదు.



WANTED

WANTED MATRICULATES AND under-graduates to work as our permanent salesmen on high pay or commission. Apply with one and half anna stamp for particulars to: ALLIED INDUSTRIES & TRADING CORPORATION, ALIGARH. U.P.

ప్రకటన

తెనాలి తాలూకా వల్లభాపురం గ్రామ కాపురస్థుడు అగ్గు నారపరెడ్డి కుమారుడు కోటిరెడ్డి తెలియపరచునది యేమనగా, నేను కొంతమంది భాగస్థులతో అగ్గు కోటిరెడ్డి అండ్ కంపెనీ అను పేరుతో కంపెనీ స్థాపించి 1942 సం॥ 15 అక్టోబరు వరకు ధాన్యము, పసుపువగైరా వ్యాపారము చేసియుంటిని. సదరు కంపెనీలో భాగస్థుల నందరిని, పై 15-10-42 తేదీన లెక్కలు కట్టి తొలగించితిని. గాన పైపేరుతో ఏ భాగస్థు డెట్లు వ్యవహరించినను సదరు కంపెనీ తాలూకు మిగతా భాగస్థులకు గాని, నాకుగాని జవాబుదారి ఎంతమాత్రము లేదని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

వల్లభాపురం, 26-10-42. } (సం) అగ్గు కోటిరెడ్డి

కావలెను

ఆదోని మునిసిపాలిటి, ఆదోని తాలూకు వాటర్ వర్క్సు, పబ్లిక్ వర్క్సు నిర్వహించుటకు రు 70-5/2-125 లు స్కేలుతో నెలకు రు 70/-ల జీతముమీద తాత్కాలికముగా ఒక ఇంజనీరింగ్ సూపర్‌వైజరు కావలెను. అతనికి కరణ్ వేయున్న అలవెన్సు యివ్వబడును. అభ్యర్థులు 1937 జులై 7 వ తేదీ జి. ఓ. నెం. 2555 లో నిర్ణయించిన యోగ్యతలు కలిగియుండవలెను. దరఖాస్తులు నిర్ణీత ఫారములలో పంపవలెను. దరఖాస్తుఫారం 1 కి రు 3/- ల వంతున చెల్లించి తీసికొనవచ్చును.

2. మునిసిపల్ హయ్యర్ యెలిమెంటరీ బాలికా పాఠశాలకు ఖాయపు ఉద్యోగమునకు రు 30-2/2-50 ల స్కేలుతో నెలకు రు 30/-ల జీతంమీదటక సెకండరీ గ్రేడు ట్రెయిన్డు టీచరున్నూ, మునిసిపల్ బాలుర యెలిమెంటరీ స్కూళ్లకు రు 15/-ల మీద తాత్కాలికముగా, మరాఠీ ట్రెయిన్డు టీచరున్నూ కావలెను. దరఖాస్తులతో రిజిస్ట్రేషన్ ఫీజు 8 అణాలు పంపవలెను.

దరఖాస్తులు 12-11-42 లోగా కమీషనరుగారికి చేరులాగున పంపుకొనవలెను.

(సం) ఐ. రాజారావు, కమీషనరు.

నోటీసులు

బెజవాడ సబుకోర్టులో

Sc. 128/42.

వాది:—గుండా సత్యనారాయణ కాళంగి నరసింహంఫరం.

ప్రతివాదులు:—1. మోతీజీ బభూత్‌మల్ అండ్ కో. 2 మనిలాల్ మోతీలాల్లా.

వాదిఫరంవారితో ప్రతివాదులు జరిపిన కంట్రాక్టుప్రకారం damages కు వాదులు ప్రతివాదులమీద పైనెంబరు 5 న దావాను దాఖలుచేయగా 1-వ ప్రతివాదికి నోటీసునిమిత్తము ది 9—11—42 వ తేదీకి వాయిదా వేసినారు. గాన సదరు తేదీన 1 వ ప్రతివాదికిగల ఆక్షేపణలు కోర్టువారితో మనవిచేసుకోవలెను. లేనియెడల యెక్సుపార్టీ చేసి డిక్రీ యివ్వబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

కుందేరు సత్యనారాయణ పంతులు, 22-10-42. వాదితరపు వకీలు.

అనంతపురం జిల్లా కోర్టులో

O. P. No 78 of 1942.

అర్జీదారు:—నడిమింటి పోతిరెడ్డి.

రెస్పాండెంట్లు:—1. బసిరెడ్డిగారి చిదంబరరెడ్డి, 2. బసిరెడ్డిగారి పెద్దనారప్ప, 3 బసిరెడ్డిగారి గొర్లనారాయణరెడ్డి.

అర్జీదారుడైన నడిమింటి పోతిరెడ్డి తన మనుమలు (కుమార్తె కుమార్లు) అగు మైనర్లు నారాయణరెడ్డి, లక్ష్మీరెడ్డి వీళ్లకు తన్ను గార్డియనుగా నియమింపగోరుచూ, మైనర్లుయొక్క తండ్రియగు లేటు నారాయణరెడ్డికి అనంతపురం జిల్లాబోర్డునందు రావలసిన రూ. 698/- ప్రావిడెంటుఫండు బాపత్తు మొత్తమును, మైనర్లుపరము వసూలు చేసికొనను గార్డియను అర్జీ దాఖలుచేసికొన్నాడు. అందులకై ఆక్షేపణలు వున్నయెడల తెలియచేసికొనను 21-11-42 తేది వాయిదా వేయబడినది.

అనంతపురం 24.10.42 } ఇ. సుబ్బరామరావు, అర్జీదారు వకీలు.

వసంతకుసుమాకరము

రసాయనమూ ప్రమేహరోగములకుమంచిది

తు 1 కి రూ 30.

ఆర్వరసాయనశాల, ముక్త్యాల

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఆశ్వయుజబ॥ పంచమి 1942 సం॥ అక్టోబరు 29 గురువారం

సూ॥ పం ప 2-45 ఆరు పూర్తి వర్జ్యం రా 1-31 మొ 3-17 కు.

బ॥ షష్ఠి అక్టోబరు 30 శుక్రవారం

సూ॥ ప సా 4-49 ఆరు ఉ 6-53 వర్జ్యం రా 8-12 మొ 9-58 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ అక్టోబరు 28 తేది బుధవారము

అమెరికా ఉపేక్ష

"నేను వెళ్లిచూచివచ్చిన దేశములలో మిత్రరాజ్యములయెడల అపారమగు సద్భావం, సానుభూతి ఉన్నది. అయితే ఈ సద్భావ మనే జలాశయమునకు పెద్దకన్నములు పడి, సద్భావం అపాయకరంగా ప్రవహించిపోతున్నది. ఈ కన్నములు హిట్లరుగాని, మన యితర శత్రువులుగాని గావించినవి గాదు. మనంతట మనమే ఆ కన్నములను చేసుకున్నాము." ఇవి రూజ్వెల్టు అధ్యక్షునిప్రతినిధిగ రష్యాను, చైనా, పర్షియా మొదలగు ఆసియాదేశములను దర్శించి వెళ్లిన విండెల్ విల్కీ-గారి వాక్యములు. విల్కీగారి యుద్దేశమున, బ్రిటను అమెరికాలపై ప్రపంచమున, సద్భావము తగ్గిపోవుచుండుటకు గల కారణములలో, ఇతరమిత్రరాజ్యముల పై నీ రెండు దేశములును అనుసరించుచున్న వైఖరి యొకటి. బ్రిటను—అమెరికాలు రెండును మిత్రమండలియందు తామే ముఖ్యమైనవిగను, మిగిలిన చైనా-రష్యా మొదలగు దేశములను అప్రధానమగు "రెండవ తరగతి మిత్రరాజ్యములుగ"ను పరిగణించుచున్నవి. బ్రిటను అమెరికాలు ఇంతవరకును యుద్ధవ్యూహముల ముందుగ సంప్రదించుకొని, నిర్ణయముల గావించుకొని, అటుపిమ్మట నితర మిత్రదేశములకు దెలుపుచున్నవి. వానిని గూడ కలుపుకొని మనసిచ్చి సంప్రదించుట లేదు. నిజముగ శత్రురాజ్యముల తాకిడికి, అధికముగ గురియై ఎక్కువ కష్టనష్టముల కోర్చి ఇంతవరకు జయప్రదముగ ప్రతిఘటించిన దేశములు ఐరోపాలో రష్యా, ఆసియాలో చైనా మాత్రమే. అట్టి స్థితిలో వానిని రెండవ తరగతి దేశములుగ పరిగణించి వానిని "తక్కువ"గ చూచుచుండుట వలన ఆ దేశములకు రోషమును నిరుత్సాహమును గల్గుట సహజము.

కాని, యింతకంటెను గూడ, బ్రిటను — అమెరికాలు తమ సంగ్రామాశయముల స్పష్టముగ నిర్వచింపకపోవుటయు, నిర్వచించిన వరకైన బ్రిటను ఇపుడమలు జరుపనిరాకరించుచుండుటయు, మిత్రరాజ్యములపై గల సద్భావమును తొలగించుచున్నది. ఇండియా స్వాతంత్ర్యముపట్ల బ్రిటిషు వైఖరిని గురించి అమెరికా ప్రభుత్వము పూర్తిగ మూకీభావము వహించుచుండుటచే, ప్రాచ్యదేశములయందమెరికాయెడల గల సద్భావము గూడ త్వరితముగ నదృశ్యమై పోవుచున్నదని విల్కీగారు తెలియజేసిరి. ఈ హెచ్చరికను గమనించి అమెరికా ప్రభుత్వము, త్వరలో తన వైఖరిని స్పష్టపరుపనియెడల, తరువాత పశ్చాత్తాపపడవలసిన పరిస్థితులు గూడ ఏర్పడవచ్చును. విల్కీగారి విషయముల గురించి రూజ్వెల్టుఅధ్యక్షుడు ప్రసంగించుచు "బండినిండుగ నున్న అంతమందిలో నూ ఒక్కదగ్గెనను వినిపించలే"దని పల్కిరి. అనగా, విల్కీగారి అభిప్రాయములతో తాను గూడ ఏకీభవించుచుంటి నని రూజ్వెల్టు ఉద్దేశమై యుండవలెను. రూజ్వెల్టు నిన్నటిదినమున మరికొన్ని ప్రశ్నలకు సమాధాన మొసగుచు "అట్లాంటికు స్వాతంత్ర్య ప్రకటన, ఒక్క ఐరోపా దేశములకే గాక, ప్రపంచమందన్ని జాతులకును గూడ వర్తించునని తిరిగి దృఢముగ ప్రకటించెను. దాని కిది అనుగుణముగ నేయున్నది. కాని, రూజ్వెల్టు అధ్యక్షుడీ విధముగ విశాలమగు సిద్ధాంతములను ప్రకటించుటతో నూరకొని, వివిధ దేశములపట్ల ఆసిద్ధాంతముల నమలు జరుపు విషయమున హీనమువహించి యూరకొనుచుండుచో, నీ ప్రకటనల కెక్కువవిలువ యుండదు. ఉదాహరణకు ఇండియా విషయమునే తీసుకొనుడు. అట్లాంటిక్ ప్రకటన భారతదేశమునకు వర్తింపదని చర్చిలుప్రధాని ప్రకటించుచుండగా, రూజ్వెల్టు అధ్యక్షుడు దాని నేమాత్రమును ఇంతవరకును కాదనలేదు.

అమెరికా ప్రభుత్వదేశీయాంగ కార్యదర్శి యగు కార్డెలుహల్లుగారింతకంటె కొంచెము స్పష్టముగ నున్నను, అతనుగూడ, అమెరికా వైఖరిని ధైర్యముగ ప్రకటింపజాలకపోయెను. ఆంగ్ల—భారతసమస్య యందు అమెరికాకు చాల సన్నిహితమగు సంబంధము గలదనియు, ఆవిషయమున సాధ్యమగు చర్య గైకొనుటకు అనుకూలమగు తరుణముకొరకు ఎదురు చూచుచుంటి మనియు అతడు నుడివెను. దీనినిబట్టి — భారత సమస్య—మిత్రమండలి కంతకును సంబంధించిన విషయముగ పరిగణించుటకు-అమెరికా ఇంకను సిద్ధముగ లేదనియు, దీనిని బ్రిటను సంబంధించిన ప్రత్యేకసమస్యగనే పరిగణించుచున్న దనియు తలంపవలసియున్నది. భారతస్వాతంత్ర్య సమస్యయందు అమెరికా జోక్యము గల్గించుకొనుటను, బ్రిటిషు ప్రభుత్వ నాయకులు సహించుట లేదను విషయము ఇపుడు అందరికును దెలిసిన రహస్యమే. కాని, అమెరికా తన ధర్మమును సరిగ గుర్తించినయెడల బ్రిటిషు వైఖరిని మార్చుట కష్టముగాదు. ఈ సమయమునందే అమెరికా, బ్రిటిషు సామ్రాజ్యవాదుల చిత్తప్రవృత్తిని మార్చజాలనిచో, సంగ్రామానంతరము మార్చగలుగునని నమ్ముట అసాధ్యము. ఈ మహాసంగ్రామాంత్యమునకుగూడ మిత్రదేశములలో భారతదేశమువంటి అనేకదేశములు పారతంత్ర్యమునం దుండుచో, విజయసాధన కిపుడు అమెరికాయును, ఇతరదేశములును అపారమగు త్యాగముల గావించుటవలని ప్రయోజన మేమి? అందుచే, విల్కీగారు నుడివినటులు, ప్రపంచదేశముల సద్భావమును నిలుపుకొనుటకు మాత్రమే గాక సంగ్రామాశయముల సుస్థిరముగ నమలు జరుపుకొనుటకు గూడ, అమెరికా ప్రభుత్వము భారతసమస్యయందు జోక్యము గల్గించుకొని, ఈ దేశముపై పరిపాలనాధికారమును భారతీయులపరమొనర్చుటలో బ్రిటిషు ప్రభుత్వమును వెంటనే ఒత్తిడిచేయుటుచితము.

స్టాలినుగ్రాడున కిరుప్రక్కల రష్యనుల ఒత్తిడి

నగరము ఉత్తరమున నున్న సేన నగరములోపలిసేనతో సంధించెనా?

టు ఆప్సీకి ఈశాన్యమున పోరాటము

స్టాకుహోం, అక్టోబరు 27:—

స్టాలినుగ్రాడులో శత్రువులవత్తిడి తగ్గించునిమిత్తం ఆ నగరమున ఉత్తరమునను దక్షిణమునను రష్యనులు ప్రారంభించినదాడులు బలవత్తరము లగుచున్నవి.

నగరము ఉత్తరమున నుండిన రష్యనుసేన నగరములోనికి వచ్చి అచ్చట ఉత్తరభాగములో పోరుచున్న రష్యనుసేనతో కలసికొనెనని వార్తవచ్చెను. కాని అది ఇంకను ధ్రువపడలేదు. ఈ వార్త నిజమగుచో, ఈ ఉత్తరభాగమున గల ఫ్యాక్టరీలప్రదేశములో జర్మనులస్థితి విషమము కాగలదు.

స్టాలినుగ్రాడులో రష్యను సేన స్థయిర్యముగా నిలువబడుట వల్లనే ఉత్తరమునుండి క్రొత్తసేన ఈ విధముగా వచ్చుటకు వ్యవధి ఏర్పడినది.

ఏనను ఇంకను జర్మనులు నగరములో తమకు చేత నైనంతవరకు దాడులు సాగించు పద్ధతిలోనే యున్నారు.

నగరము ఉత్తరమున

మాస్కో, అక్టోబరు 27:—

నగరమున కుత్తరమున జరిగిన యుద్ధమును గురించి ఈ క్రింది సమాచారము తెలిసెను:-

"జర్మనులు అమితమగు నష్టమునకు లోనగుచున్నారు. ఒక రష్యను సైనికదళము 800 మందిని సంహరించి 6 టాంకులను బ్రద్దలు కొట్టెను. రష్యనులు మొన్న ఆక్రమించిన స్థానముపై శత్రువు గావించిన తిరుగుదాడు లన్నియు నిరర్థకములైనవి. చాలా యుద్ధసామగ్రి వారికి నష్టమయ్యెను. నగరములోని రష్యను సేనకు ఇచ్చటి రష్యను సేన చాలా చేరువయైనది"

డాను ప్రదేశము

నగరమునకు సమీపమున ఉత్తరమున ఈ రీతిగా నుండగా, ఉత్తరమున కొంత దూరమున డాన్ నదీతీరమువద్దను డాన్ వాగ్గుల మధ్య నున్న చాలా స్థలములలోను శత్రువుకు ఓటమి సంప్రాప్తమైనది. కందకములనుండి తరిమివేయబడెను.

నగరము దక్షిణమున

నగరమునకు సమీపమున దక్షిణమున శత్రువు అనుకొనునంత హెచ్చు రష్యను సేన వచ్చి మీద పడినది.

నగరములో

నగరములో ఉత్తర భాగమున ఫ్యాక్టరీ ప్రదేశము పైకి సూటిగాను, ఇరు ప్రక్కలనుండియు గూడ జర్మనులు త్రోసుకొని వచ్చినను రష్యనులు అణుమాత్రమైనను చలించక సుస్థిరులై యున్నారు. ఒకచోట తనవారు వెయ్యిమంది మరణించుటచేత శత్రువు వెనుకకు తగ్గెను. ఒక శత్రుపటాలము సర్వనాశనమైనది. ఇక్కడ చాలా జర్మను సైనికదళములలో ఇప్పుడు ఒక్కొక్కటింటిలో ముప్పై వలపై మంది కన్న ఎక్కువమంది లేరనియు, మిగత వారందరు హతులైరనియు ఖైదీలుగా చిక్కిన జర్మను సైనికుల ద్వారా తెలియవచ్చినది.

ఒక వీధిలో తామాక్రమించిన 300 గజముల మేరను నిలువబెట్టుకొనుటకు జర్మనులు పడినపాట్లు అనేకము. అనుభవించిన నష్టము అపరిమితము.

నగరదక్షిణభాగమున శత్రువు బలవంతుడుగా లేడు. తన బలములన్నిటిని ఉత్తరభాగమున ఫ్యాక్టరీల ప్రదేశములో కేంద్రీకరించుటయే ఇందుకు కారణము. దక్షిణభాగమున రష్యను సేన యొక్క అగ్రభాగము నగరదక్షిణపరిహద్దుగా నున్న కొండలమీదాటి బయటికి వచ్చెను. ఇంకొక కొండగూడ ఇప్పుడు వశపడుటవల్ల ఈపరిహద్దుదాటి 150 గజములకు ముందుకువచ్చినదని చెప్పవచ్చును. ఈ రష్యను పురోగమన ఫలితంగా నగరదక్షిణ భాగమున శత్రువుకు చోటు చిక్కక అవకాశమే లేకుండ పోయినది.

క్రొత్తరష్యనుసేనలరాక

నగరమునకు క్రొత్త రష్యను సేనలు వచ్చినవి. రష్యను సేనానియగు రోడిమ్త్సేవ్ గారు సురక్షితమగు సేలగదిలోనుండి, సేనలు ఎప్పుడెప్పు డేమిచేయవలెనో ఉత్తరువు చేయుచున్నారు.

15 రోజులలో జర్మనునష్టములు

స్టాలిన్గ్రాడులో జర్మనులు సంరంభించినప్పటినుండి ఇప్పటివరకు కడచిన 15 రోజులలో 30 వేలమంది జర్మనులు మరణించిరి. 500 టాంకులు కొన్నివందల విమానములు వారివి నాశన మయ్యెను. ఆరు రోజులలో ఒక రష్యను సైనికదళము అనితరసహాయముగా 4వేలమంది శత్రుసైనికులను 160 టాంకులను మట్టుపెట్టగలుగుట ఎన్నతగిన విషయము.

కాకసస్సురంగము

కాకసస్సు పడమటి భాగమున నల్లసముద్ర రేవుపట్టణ మగు టుయెప్సీకి వచ్చు మార్గమున, టుయెప్సీకి ఈశాన్యమున స్థితిగతులు కొంచెము తారుమారైనను ఆ రేవుపట్టణమునకు రక్షణగా వలయాకారముగా నున్న కొండలవద్ద రష్యనులు పట్టుదలతో పోరాడుచున్నారు. శత్రువుకు వెనుకప్రక్కకు చేరి రష్యనులు ఒక గ్రామమును ఆక్రమించి దిగ్భ్రమ కలుగజేసిరి. జర్మను పక్షమున పోరుచున్న రుమేనియను ప్రత్యేక సైనికడివిజను చాలా వరకు ఆఖరైనది. ఈ డివిజను పర్వతయుద్ధములలో ప్రత్యేక నైపుణిని అలవరచుకొనియు ఇట్టి యుద్ధములకు లోనయ్యెను. యుద్ధస్థలముగా నున్న కొండలు టింబరువృక్ష సముదాయముతో నిండియున్నవి. కొండల కనుమల ద్వారా దూరి టుయెప్సీకి పోవుట జర్మనుల ప్రయత్నము. దూరిపోనీయకుండ అడ్డుట రష్యనుల దృఢనిశ్చయము. రాత్రిపూట రష్యను కాసక్ సైనికులు శత్రుశిబిరముల లోనికి దూరి శత్రువును పరచుచున్న పాట్లు వర్ణింప నలవికాదు.

సవరాసిస్కు క్రాస్నోడారు మెయికోపు టుయెప్సీలవల్ల ఏర్పడిన చతురశ్ర ప్రదేశమున గల కాకసస్సు పర్వతములు కొండలు యుద్ధరంగములుగా మారి భయము కొలుపుచున్నవి.

కాకసస్సు తూర్పుభాగమున గ్రాజ్నీకి పోవు మార్గమున మజ్దూకులో జర్మనులు అడుగు బాటుకుండ ముంచినిరోధ మేర్పడిన దని చెప్పవచ్చును.

"స్టాలిన్‌గ్రాడు పడిపోదు"

మాస్కోనుంచి వచ్చిన అమెరికాప్రతినిధి అభిప్రాయం

వాషింగటను, అక్టోబరు 28:—

మాస్కోలో అమెరికా ప్రతినిధిగా నున్న హ్యాండ్లీగారు అక్కడి పరిస్థితులను రూజ్వెల్టు అధ్యక్షునకు నివేదించుటకై వాషింగ్టను తిరిగివచ్చిరి. ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు యిట్లు చెప్పిరి:

"స్టాలినుగ్రాడు పడిపోదు. గ్రాజ్నీ నూనెగనులు రష్యనుల చేతులలోనే యుండును. ఈచలికాలములో బాటూ నూనెగనుల ప్రదేశము జర్మనుల చేతులలో బడదు."

వాల్గా ఒడ్డుకు జర్మను సేనలు

స్టాకుహోం, అక్టోబరు 28:—

రెడ్ అక్టోబరువర్క్సు ఉత్తర సరిహద్దున ఉన్న పారిశ్రామిక ప్రదేశమునకున్న సన్నని యుద్ధరంగమున చాల క్లిష్టపరిస్థితి యేర్పడినట్లు రాయిటరు ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు. ఐదుగంటలు ప్రచండమగు పోరాటము జరిగిన మీదట వాల్గా ఒడ్డుకు జర్మను సేనలు చొచ్చుకొనిపోయెను. రష్యను సేనలు యెదురుదాడుల నెన్నిటిని జరిపినను ప్రయోజనములేకపోయెను.

తూర్పురష్యాలో చలికాలం

మాస్కో, అక్టోబరు 27:—

జపాను దండెత్తుటకు వీలున్న రష్యా తూర్పుభాగమను సైబీరియాలో ట్రాన్సు బైకీరియా రాష్ట్రము మంచుచేత పూర్తిగా ఆవరింపబడియున్నది.

కీ॥ శే॥ సర్ కె. వి. రెడ్డిగారు

మేయరు సానుభూతిసభ

కీ॥ శే॥ సర్ కె. వి. రెడ్డిగారి మరణమునకై విచారము తెలుప ఆర్మీనియనుపీఠిలో సెంటుమేరీహాలునందు నవంబరు 2 వ తేదీ సాయంకాలం 5-30 గం. మదరాసుమేయరు గారు బహిరంగసభ ఏర్పాటుచేసిరి. గవర్నరుగారు అధ్యక్షతవహింతురు.

ఉత్తర రష్యాలో బ్రిటిషు విమానములు

—(*)—

రష్యాకువచ్చు సప్లయి నావలను రక్షించుటకు

మాస్కో, అక్టోబరు 27:—

బ్రిటిషు విమానమంత్రి కార్యాలయము వార్తిచ్చింది సంగతి బయటపెట్టిరి:—

"వెనుక బ్రిటిషు హరికేను ఫైటరువిమానములను రష్యాకు పంపునపుడు వాటిని ఉపయోగించు విధమును రష్యను పైమానికులకు నేర్పునిమిత్తం బ్రిటిషు పైమానికులుకూడ పోయిరి. విమానము లక్కడ ఉండిపోయెను. బ్రిటిషుపైమానికులు తిరిగి వచ్చిరి.

ఇప్పుడట్లుకాక బ్రిటిషు విమానములతో సహా పైమానికులు కూడ యుద్ధము జరుగుచున్న రష్యా ప్రాంతముయొక్క ఉత్తర అగ్రమున నెలకొనియున్నారు. ఈసంవత్సరపు వేసవికాలమునుండి ఇట్టి ఏర్పాటు జరిగినది. ఆర్కటిక్ సముద్రమువీరుగా ఉత్తరరష్యాలో మూర్మాన్స్కు మొదలను రేవులకు ఆయుధసామగ్రిని ఇతరసప్లయిలను కొనివచ్చు బ్రిటిషు అమెరికను నావలను రక్షించుకర్తవ్యమీ పైమానికులదైయున్నది. ఈ పైమానికులు విమానములపై నార్వేవరకు గస్తీ తిరుగుచున్నారు. నార్వేలోనున్న జర్మను జలాంతర్గాములు బ్రిటిషు, అమెరికను నావలను పసిపట్టి ఆటకాయించుచున్నవి. వాటికి సహాయము టార్పిడోలు వేయగల బాంబరు విమానములు. నార్వేనుండి ఉత్తరరష్యావరకు మధ్యనె చ్చటను కోస్తా మిత్రమండలి వశమునందు లేకపోవుటవల్ల అచ్చట విమానముల నంచుటకు వీలులేకపోయెను. అందువల్ల ఉత్తరరష్యాలోనున్న దూరగాములకు బ్రిటిషు విమానములే నార్వేవరకు గస్తీ తిరుగుటతప్పనిసరియయ్యెను. దారిలో జర్మను జలాంతర్గాములను వేటాడుట జర్మను విమానములు జలాంతర్గాము లెక్కడ పొంచియున్నదియు బ్రిటిషు అమెరికను నావలకు తెలియజేయుట, జర్మను యుద్ధనావలు కనబడగానే ధ్వంసముచేయుట. ఇవి, ఈ బ్రిటిషు విమానములు నిర్వహించుచున్న ఘనకార్యములు.

బ్రిటనునుండి విమానములు చాలా దూరమున నున్న రష్యాకు పంపుట చాలా గొప్ప సంగతి.

మూర్మాన్స్కు మొదలగు రేవులనుండి మాస్కో మొదలగుచోట్లకు సప్లయిలు జేరవేయుటకు రష్యనులు క్రొత్తగా రోడ్లు నిర్మించిరి. బ్రిటిషు విమానములు సంచరించు ప్రదేశము అదివరకే 60 లక్షల చదరపు మైళ్లు. రష్యావరకు విస్తరించుటవల్ల ఆ ప్రదేశముయొక్క విస్తీర్ణము మరి 5 లక్షల చదరపు మైళ్లు పెరిగినది.

స్థానికవార్తలు

మదరాసు కార్పొరేషను

మద్రాసు అక్టోబరు 28:—

మదరాసు కార్పొరేషనుసంఘము 27 వ తేదీ ప్రత్యేక సమావేశమునందు పెర్మనెంటు కాని ఉపాధ్యాయులను తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవాలని తీర్మానించిరి. స్థాయి సంఘాల సమష్టిసభయం దామోదింపబడిన కౌంసిలరులు తిరిగి వేరు వేరు శాఖాస్థాయి సంఘములకు చూప నవసరంలేకుండా కమిషనరు మంజూరుచేయవచ్చునని 1940 డిశంబరులో సభవారు తీర్మానించియుండిరి ఆ తీర్మానం యిపుడు రద్దుచేయబడెను. కట్లా చేయుటవలన పని ఆస్యమనసనని అమిషనరు తెలిపెను.

హిందీపరీక్షల ఫలితాలు

గత ఆగస్టులో జరిగిన హిందీపరీక్షల ఫలితాలు యీనెల 31 వ తేదీన త్యాగరాయ నగరసందలి హిందీప్రచార కార్యాలయమున సాయంకాలం 6 గంటలకు ప్రచురించబడును.

రాకపోకలు

మదరాసు, అక్టోబరు 28:—

మదరాసు గవర్నరు సతియగు లేడీహోప్ గారును పానాను ప్రభువుగారును ఉదకమండలమునుండి నేడుదయమున మదరాసుకు వచ్చిరి.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, అక్టోబరు 28:—		12-30 గం.
పవరను 1-కి	(టోకుధర)	44-0-0
పవరను 1-కి	(చిల్లరధర)	44-2-0
పెట్లా బంగారు	(తులం)	60.5-0
గోల్డుమూసా తులము 1-కి		59-12-0
సీమవెండి తులము 100-కి	(రెడి)	107-0-0
బారు వెండి ,,	(వాయి)	
వెండి శుద్ధం 1-కి		1-1-6

రు 250 లు బహుమతి

మీ భార్యగాని, భర్తగాని యెంత కఠిన హృదయులైనను, యీకవచం వాడిన, మీకు లొంగిపోదురు. దీనిని ధరించినవారికి, దుష్టగ్రహాల ప్రాబల్యంపోయి అన్నివిధాలయిన జయములు, అపాయాలు, తప్పిపోయి, భాగ్యం పరీక్షల్లోను, వ్యాజ్యాలలోను, సర్వీసులోను, లాటరీలోను జయం చేకూరుతుంది. అంతేగాక శత్రువులభయం వుండదు. సంతాన ప్రాప్తి కలుగుతుంది. ఒక రాగికవచం వెల రు. 1, 1-4-0. 3 ఒకేసారి కొంటే రు. 3. వెండిది రు. 1-15-0, బంగారుది రు. 3-12-0. నెం. 5 స్పెషల్ రు. 5, పోస్టేజి అధికం.

షరా:—అది పని నెరవేర్చకపోయిన ఖరీదు వాపసుచేయబడును. ఇది బూటకమని ఋజువు చేయువారికి రు 2500 లు బహుమతి. 1 (2-1)

RISHI JOTISH ASHRAM,
(A. Pr. M.) PUTLIGHAR, AMRITSAR.

వేలు గణించండి

రేడియం బంగారంతో చేసిన నగలు అమ్మటానికి ఏజంట్లు కావాలి. ఒక జత చెవిపోగులు, ఒక జత గాజులు, రెండు ఉంగరాలు, 6 తులాల బంగారం శాంపిలుగా పంపుతాము. ఉచితంగా పంపబడు ఏజన్సీమరతులకు ప్రాసుకోండి.

b-1 (2-94)

ALLIED TRADERS
P. B. 261, LAHORE.

మనవి

సమస్త భవిష్యత్ వ్యాపారాల్లోను పురుషోత్తమాచారియర్ రవిజోతిష నిలయం

నర్సాపురం. ప. గో. జిల్లా

వారిశో సలహా తప్పక చేసిచూడండి సరియైన జననవైము లేక జాతకం పంపిన వారికి బహుశ్రద్ధగా 1 సం. ఫలితం నెల వారీ, రు 2/8 లకు వారఫలితములు రు 10/- లకు 5 ప్రశ్నలు రు 1/8 లకు వాని పంపబడును. ప్రశ్నలకు నక్షత్రం లేక ప్రశ్న వైముచాలును. వార ఫలితం వ్రాయించువారు అడ్వాన్సు పంపవలెను.

మంచి గడియారాలు తక్కువ ధరలు

మేము యుద్ధానికిముందు కొనటంబట్టి చౌకగా అమ్ముతున్నాం. సరియైనవైము చూపుతుంది. 5 సం॥ గ్యారంటీ. క్రోమియం కేసు రిస్టువాచి రు 12/8/- గోల్డన్ రు 14/- లేడీస్ వైజు రు 14/- రోల్డుగోల్డు రు 16/8/- రెక్టాంగులర్ రు 20/-4 జాయల్సుగల రోల్డుగోల్డు 10 సం॥ల గ్యారంటీ రు 25/- శ్రేష్టమైంది రు 27/- పోస్టేజి అ. 10 లు అదనము.

H. DAVID & CO, P.B. 11428, CALCUTTA.

జాగ్రత్త!

దగ్గు, శైత్యములను నేడు అశ్రద్ధచేసినచో అవి చాలా బాధపెట్టును. తరుచుగా అవి న్యుమోనియా, ప్లూరిసీ, ఉబ్బసము, క్షయ మొదలగు వ్యాధులకు సూచనలు. దగ్గు, శైత్యములు రాకుండ ముందుగానే జాగ్రత్తగా నుండుము. అవి వచ్చినపుడు అశ్రద్ధ చేయవద్దు. మంచివంయును తీసుకొనుడు.

కాసబిన్

దగ్గు, శైత్యములకు శ్రేష్ఠమైన మందు.

శాస్త్రయుక్తముగా తయారుచేయబడినది.

BENGAL CHEMICAL
CALCUTTA - BOMBAY.

మద్రాసు ఏజంట్లు:
యస్. దేశాయి గౌండర్ & కో,
17, పైలట్సరోడ్డు, కీల్పాకు.

లివరైట్సుకంపెనీ

హెడ్ ఆఫీసు : తణుకు పిన్ గోదావరి.

WANTED AGENTS! ఏజంటులు కావలయును

క్యాలండర్లు



ఘనసార చందిన్క

శరీరారోగ్యమునకు వజ్రాయుధము. ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటు శరీరారోగ్యములను స్త్రీల కనుమవ్యాధులను ఖండించును. సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి. ప్రత్యేకం. అనుపానమునకు చందిని అత్తరుసీసా రు0-8-0

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా.
నెం. 8.

కాశ్మీర్
దద్దు కఫము, ఆయాసముకు,
క్షారసముద్రం ఫార్మసీ,
రాజమండ్రి.

హార్లిక్సు యిచ్చువరకు ఆహారము భుజింపలేక పోయెను

104 డిగ్రీల జ్వరమన్న ప్రమాదము. ఉష్ణముచే దేహము మండుచున్నప్పుడు ఏ ఆహారము తీసుకొనక పోవుటచే అలసిన స్నాయువులకు తగుశక్తి నివ్వకపోవడము ప్రమాదకరము.

డాక్టర్లు ఆహారపుష్టిసంశయమును తీర్చినారు. హార్లిక్సు తగు ఆహారమని ఋజువు చేయబడినది. ఇతరాహారములన్న ఆసహ్యము. హార్లిక్సు దుర్బలమైన కడుపుకు హాని గలుగజేయక సులభముగా జీర్ణమై సకలావయవములకు తగుశక్తిని ఇచ్చును. తేర్గడకాలమునందు ఇతర రోగాలు రాకుండ కాపాడును. జ్వరముచే బాధపడి ఇప్పుడు దేహదారుఢ్యముతో నున్నవారందరు హార్లిక్సును అభినందించుచున్నారు. ఆస్పత్రులలో హార్లిక్సు ఇచ్చు ఏర్పాటుచేసినారు.

హార్లిక్స

కోల్పోయిన శక్తి చైతన్యములనుచేకూర్చును

స్థాపితం: 1920

శ్రీ కృష్ణ ఆశ్రమము

కష్టము, మేహ సుఖ, బొల్లి మొదలగు దీర్ఘవ్యాధులకు గ్యారంటీచికిత్స

రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

ఇండియా డిఫెన్సు రూల్సుక్రింద కేసు

—(*)—

అప్పీలులో ముద్దయి విడుదల

గుంటూరుజిల్లాజడ్జి తీర్పు

(మా విలేఖరుల వద్దనుండి)

గుంటూరు, అక్టోబరు 26:—

ఇండియా డిఫెన్సురూల్సు 38 (5) 38 (1) క్రింద తెనాలి సబ్‌డివిజనలు మేజస్ట్రేటుగారు పొన్నపల్లి లక్ష్మీనారాయణగారికి 15 మాసముల కఠినశిక్ష రు 150/- లు జరిమానా అది చెల్లించకున్న 15 వారాలు శిక్ష విధింపగా ఆయన గుంటూరుజిల్లాజడ్జిగారి కోర్టులో అప్పీలు దాఖలు చేసుకొనిరి. దానిమీద జిల్లాజడ్జి కే. శ్రీనివాసన్‌గారు శిక్షను రద్దుచేయుచు జరిమానా వసూలు చేసినయెడల తిరిగి ముద్దయికి వాపసు చేయవలసిందిగా 24 వ తేదీ శనివారం తీర్పు చెప్పిరి.

కేసు వివరాలు

ప్రథమంలో క్రిందికోర్టులో యీ లక్ష్మీనారాయణగారితోబాటు మరి ముగ్గురిమీద ఆగస్టు 12 వ తేదీని విద్యార్థులు సమ్మె చేయవలసిందిగాను, దుకాణదారులు దుకాణములు మూయవలసిందిగాను ప్రోత్సహించుచు మరికొన్ని అక్రమ చర్యలను జరిపినట్లు కేసుపెట్టబడెను. సబ్‌డివిజనలు మేజస్ట్రేటుగారు మిగిలిన ముగ్గురిని విడుదలజేసి యీ లక్ష్మీనారాయణగారికి మాత్రము శిక్షవిధించిరి.

సాక్ష్య పరిశీలన

ఇందుకు గల కారణములను జడ్జిగారు పరిశీలించుచు అప్పెలెంటుపై కేసులో సాక్ష్యము బహు కొద్ది యనిని చెప్పిరి ఆయన రేపల్లె సబ్ మేజస్ట్రేటుగారిని కోర్టు మూసివేయవలసిందిగా కోరినన్ని ఆరోపింపబడెను. ఈయనవిద్యార్థుల ఊరేగింపు నాయకత్వము వహించినట్లు, దుకాణాల మూయవలెనని ప్రబోధించినట్లు సాక్ష్యమే లేదు. ఈయన, యితర ముద్దయిలు విధ్వంసకచర్యలను ప్రోత్సహింపకుండ జనము శాంతముగ చెదలిపోయేటట్లు చేయవలెనని ప్రయత్నించినట్లును సాక్ష్యములో గలదు.

జడ్జిగారు ప్రాసిక్యూషను సాక్షులసాక్ష్యమును యింకను పరిశీలించుచు సబ్‌డివిజనలు మేజస్ట్రేటు తీర్పులో వ్రాసినట్లు తహశీల్దారు ఆఫీసు మూసివేయవలసిన అవసరము వచ్చినట్లు లేదనియు, సబ్ మేజస్ట్రేటు సాక్ష్యమే అందుకు ఆధారముగ నున్నదనియు, సబ్ మేజస్ట్రేటుగారిని ఆఫీసు మూసివేయవలసిందిగా మొదట గేటువద్దను, తరువాత కోర్టుహాలువద్దను కోరుతూ పెద్ద సంఘముతోవచ్చినట్లు తీర్పులో జెప్పిన అంశముల వర్గన అందుగా ఉండవచ్చునాని యేమాత్రమును సరియైనది గాదని చెప్పవలసియున్నదనిరి.

డిఫెన్సు చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించెనా?

ఇకను యీ అప్పెలెంటు ఇండియా డిఫెన్సురూల్సు నిబంధనలకు విరుద్ధముగా ప్రవర్తించిరా యన్న యితర ముద్దాయిల విడుదలకు సంబంధించిన యంశములనుగూడ విచారించవలెనని జడ్జిగారు చెప్పుచూ "నేర ముజరిగినట్లు చెప్పేరోజున అప్పెలెంటున్న ఆయన సహచరులును దుకాణములను, ఆఫీసులను మూసేయవలసిందిగా కోరింది యేమీ ప్రమాదాలు జరుగకుండా ఉండవలెనని కావచ్చు. సబ్ మేజస్ట్రేటు ఆఫీసును కాంగ్రెసు నాయకుల అరెస్టుకు అసమ్మతిగా మూసివేయవలసిందిగా కోరితే అక్రమచర్యయే అవుతుంది. కాని సంగతిసందర్భాలుచూస్తే అప్పెలెంటు దుష్ఫలితాలు జరక్కుండా చూడవలెనని అటుల కోరినయెడల అది అక్రమచర్యగా నిర్వచింప కష్టము. అప్పెలెంటు కమ్యూనిస్టని పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు ఒప్పుకొనెను. ఆయన అరాజకచర్యలు పనికి రావని కరపత్రములు పంచినట్లుగలదు. ఈ పరిస్థితులలో అప్పెలెంటు ప్రభుత్వోద్యోగి తనధర్మమునిర్వహించకుండా ఆటంకపరిచినట్లు నేను తలంపను. ఆరోజున అప్పెలెంటు యితరముద్దయిలు శాంతకార్యముల పని జేయయత్నించినట్లు సాక్ష్యముండగా యీయన చర్యలకు అపార్థము గల్పించుటగాని, సాక్ష్యమునుబట్టి ఆయన ఒక్కడే ఇండియా డిఫెన్సురూల్సుకు భంగముగ ప్రవర్తించెనని గాని చెప్పుట సరిగాదు. అందుచేత ఆయన శిక్షను రద్దుచేయుచున్నాను" అని తీర్పులో వ్రాసిరి.

శ్రీ యం. వి. నరసింహాచారిగారు అడ్వొకేటు, అప్పెలెంటుపక్షమునను, పబ్లికు ప్రాసిక్యూటరు డి. యస్. చౌదరిగారు క్రౌను పక్షమునను వాదించిరి.

పత్తికొండ (ఒక సవరణ)

అక్టోబరు 27:—

అక్టోబరు 26వ తేదీ పత్రిక ౫-వ పేజీలో పత్తికొండఅనుకీర్తికను ప్రచురించినవార్తలో ఆదోనీ డిస్ట్రిక్టు కలెక్టరుగారు 9 మాసముల శిక్ష విధించినది శ్రీ తోరణాల రత్నయ్యశెట్టిగారి కని పాఠకులు చదువుకోవలెను.

ఉప్పుకొటారుల దోపిడి కేసులో శిక్షలు

కొవ్వూరెడ్డి సూర్యనారాయణగారి అరెస్టు

నాగప్పసతి అరెస్టు

(మా విలేఖరులవద్దనుండి)

గూడూరు, అక్టోబరు 26:—

గూడూరు సబుకలెక్టరువారు, నూజివీడు పేట ఉప్పుకొటారుల దోపిడి నేరముక్రింద లోగడ అరెస్టుచేయబడియుండినవారికి శిక్షలు విధించిరి. డిస్ట్రిక్టుబోర్డుమెంబరు వేనాటి వెంకటరెడ్డి గారికిని, మోచర్ల హనుమంతరావు, చిలుకోటి రంగయ్య, మాచర్ల రాచయ్యగార్లకు ఇండియాడిఫెన్సు రూల్సు 56(4) సెక్షన్ క్రింద ఒక్కొక్కరికి సంవత్సరము చొప్పునను, ఉప్పు చట్టము 74 క్రింద 6 మాసములచొప్పునను కఠినశిక్ష విధించిరి. వారు గూడూరు సబుజైలునుండి అలిపూరుజైలునకు తీసుకొని పోబడిరి.

శ్రీ కొవ్వూరెడ్డి సూర్యనారాయణగారి అరెస్టు

ఏలూరు, అక్టోబరు 26:—

సుప్రసిద్ధ కాంగ్రెసువాదులును, జిల్లా రైతుసంఘ ఉపాధ్యక్షులున్నూ, వెస్టరన్ యిండియా లైఫ్ యిన్సురెన్సు కంపెనీకి ఉత్తర సర్కార్లు ఛీఫ్ ఆర్గనైజరుగా పని చేయుచున్నట్టియూ, శ్రీ కొవ్వూరెడ్డి సూర్యనారాయణగారిని డిఫెన్సురూల్సు 129 క్రింద నేటి ఉదయం వారియింటివద్ద అరెస్టు చేసిరి.

కొత్తూరి రాములుగారివిడుదల

నరసరావుపేట, అక్టోబరు 26:—

చిలకలూరిపేట వాస్తవ్యులు శ్రీ కొత్తూరి రాములుగార్ని నిషేధపు కరపత్రములు పంచిపెట్టిన నేరమునకు సుమారు 20 దినముల క్రితము చిలకలూరిపేటలో అరెస్టుచేసి స్థానిక సబ్ జెయిలునందుంచి, మొన్నటిరోజున వారిని వదిలివేసిరి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారికేసు విచారణ

సత్తెనపల్లి వాస్తవ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, ఏ. కృష్ణమూర్తిగార్లు శ్రీ జిల్లామేజస్ట్రేటుగారి వుత్తర్వునుల్లంఘించి సెప్టెం 25 తేదీన అఖిలభారత నిర్బంధ నిరసనదినమును సత్తెనపల్లిలో జరుపుటకు పూరేగింపు జేసిరను నేరమునకు ఇండియా రక్షణచట్టముక్రింద పోలీసువారు అరెస్టుచేసి స్పెషల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగారైన తామసుగారియెదుట వైవారికైన కేసుపెట్టిరి. శ్రీ మేజస్ట్రేటుగారు మొన్నటి దినం యిచ్చట వారిక్యాంపులో వైకేసు విచారించి ముద్దాయీలనువార్జి జేసిరి.

అమలాపురం కాంగ్రెసువాదుల అరెస్టు

కాకినాడ, అక్టోబరు 27:—

శ్రీ నడింపల్లి సత్యనారాయణరాజు, భూపతిరాజు వేంకటపతిరాజు, పురాణపండ సత్యనారాయణమూర్తి గార్లను రంగాపురంలో అమలాపురం పోలీసువారు శనివారమునాడు డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు క్రింద అరెస్టుచేసిరి. వారిని అమలాపురం సబుజెయిలులో రిమాండులోనుంచిరి.

కోట్ల నాగప్పగారి భార్య అరెస్టు

కర్నూలు, అక్టోబరు 26:—

ఇప్పుడు డిటెన్షనులో ఉన్న హరిజన్ యం. యల్. ఎ. శ్రీ యస్. నాగప్పగారి భార్య శ్రీమతి అమరావతమ్మగారు బసుస్టాండువద్ద యీ ఉదయం అక్రమ కరపత్రములను పంచిపెట్టుచుండగా పోలీసువారు అరెస్టుచేసిరి.

తంతితీగెలు కోసినందుకు కేసు

ఆరుగురు బాలురు టెలిగ్రాపు తీగలు కోసినట్లున్ను, పట్టణకాంగ్రెసు సంఘ కార్యదర్శి హనుమాభోజిరావుగారు, చరఖా సంఘం అధ్యక్షుడు చిత్తరి రామయ్యగారు వారి నాచర్యలకు ప్రోత్సహించినట్లును ఇండియా డిఫెన్సు రూల్సు ఆర్డినెన్సుక్రింద పెట్టిన కేసు తిరిగి శనివారం స్పెషలు మేజస్ట్రేటు టి. ప్రభాకరరావుగారి యెదుట విచారణకు వచ్చెను. చిత్తరి రామయ్యగారి పక్షమున కొందరుసాక్షులు విచారింపబడిరి. దానితో విచారణ ముగిసెను.

ఈముద్దయిలమీదనే (అందు అచ్చయ్యశెట్టిగారు లేరు) మరొకరోజు మరొక చోట టెలిగ్రాపుతీగలు కోసినట్లు తేలిపిన కేసు విచారణ గూడ ముగిసెను.

ఈ రెండుకేసులలోగూడా అప్రువరుగా తీసుకున్న ఒక బాలుడు (2 వ ముద్దయి) వెంకటసుబ్బయ్య క్షమాపణ సంగీకరించి మేజస్ట్రేటుగారు వదలివేసిరి.

కొరడా దెబ్బలశిక్ష వేయవలెనను కోరిక

పోలీసు ప్రాసిక్యూటింగు ఇన్‌స్పెక్టరు కే. వి. రామన్నగారు ముద్దయిలకు శిక్ష విధిస్తే కొరడాదెబ్బల శిక్షగూడా వేయవలెనని కోర్టువారికి విన్నవించిరి.

మరొక కేసులో (ఆర్డినెన్సుకింద కాదు) ఈ బాలురందరును (వెంకటసుబ్బయ్య తప్ప) కొన్ని యింట్లగోడలమీద రేకు అచ్చుతో అక్రమనినాదమును ముద్రవేసిరనియు, వారిని హనుమాభోజిరావు, రామయ్యగారలు అందుకు ప్రోత్సహించిరనియు దేబడిన కేసునుగూడ ఆ మేజస్ట్రేటుగారే విచారించిరి. శనివారం విచారణ ముగిసెను. ఈ కేసు లన్నింటిలోను మేజస్ట్రేటుగారు తీర్పుకు వాయిదా వేసిరి.

కర్నూలు కేసులో శిక్ష తగ్గింపు

కర్నూలు, అక్టోబరు 25:—

సెప్టెంబరు 8వ తేదీని నంద్యాల టెలిగ్రాపుస్తంభంవద్ద తీగలను కోసే పనిముట్లు దగ్గరఉంచుకొని నక్కి ఉన్న నేరమునకు నంద్యాల జాయింటు మేజస్ట్రేటుగారు డి. సుబ్రహ్మణ్యగుప్త, ఇ. సుబ్బారెడ్డి, టి. పిచ్చయ్య, సుబ్బుపేరసింగరావుగారలపై ఇండియా డిఫెన్సు రూల్సు కిందను, 1942 ఆర్డినెన్సుకిందను ఒక్కొక్కరికి 3 యేండ్లు కఠినశిక్ష విధింపగా దానిపై అప్పీలుజేసిరి. కర్నూలుజిల్లా సెషన్సు జడ్జిగారు దానిపై తీర్పుజెప్పుచు వారినిశిక్షించటం న్యాయమే అనియు, యిటువంటి నేరములు గట్టిగా నణచివేయవలసినదే యనియు అభిప్రాయమును దెల్పి యీ కేసులో ముద్దయి యెట్టినష్టమును గలుగజేయకముందు పట్టువడినందువల్ల శిక్ష యెక్కువని మొదటి ముగ్గురు ముద్దయిలకు ఒక్కొక్కరికి ఒక్కొక్క సంవత్సరము శిక్షగా మార్చిరి.

ఇక నాల్గవ ముద్దయి మేజస్ట్రేటుగారికి క్షమాపణ జెపుతూ తాను స్నేహితులబోధకల్ల చెడుమార్గంలో అప్పటికప్పుడు పోయినట్లును, యికముందు వాటిలో పాల్గొనినట్లును హామీ నిచ్చినందువల్ల ఆయనశిక్షను 9 మాసముల కఠినశిక్షకు తగ్గించిరి.

దుగ్గిరాలలో సాముదాయిక జరిమానా వసూళ్ల యేర్పాటు

తెనాలి, అక్టోబరు 26:—

తెనాలితాలూకా దుగ్గిరాల గ్రామమునకు వేసిన సాముదాయిక జరిమానా వసూలు నిమిత్తం అసిస్టెంటు కమర్షియల్ సేల్సు టాక్సు ఆఫీసరుగారగు శ్రీ ముక్కాముల సుబ్బారావుగారు దుగ్గిరాలకు వచ్చి చార్జీ తీసికొనిరి. సదరు జరిమానా ఏవిధముగా వసూలు చేయవలెనో ఆలోచించుచున్నారు. ఆస్తినిబట్టి భూమిసిస్తునుబట్టి మునిసిపల్ టాక్సును బట్టి, సేల్సు టాక్సునుబట్టి, వృత్తిపన్నునుబట్టి ఇన్‌కంటాక్సునుబట్టి గూడా వసూలు గావించుదురని తెలియుచున్నది.

లావు వీరయ్యగారికి శిక్ష

బెజవాడ, అక్టోబరు 26:—

నందిగామతాలూకా, కొణకంచి కాపురస్తుడు లావు వీరయ్యగారు రైల్వే సిగ్నలు కాటంకము కలుగజేసిరను నేరమునకు బెజవాడ సబుకలెక్టరుగారు మూడు సంవత్సరముల కఠినశిక్ష విధించుచూ తీర్పు చెప్పిరి.

స్త్రీలకు సుఖజీవనాన్ని చేకూర్చును



అబలా-బంధబ్ జోగ

గర్భాశయము సక్రమంగా నుండనిచో స్త్రీల ఆరోగ్యం, ఆనందం, సౌందర్యం, గర్భధారణ తయారు మొందును.

అబలా-బంధబ్ జోగ ల్యుకోరియా, కట్టునొప్పి, అతిస్రావము, దడ, తలనొప్పి, వంధ్యత్వము మొదలగు గర్భాశయ, బహిష్టు జబ్బులకు ప్రశస్తమైన ఆయుర్వేదఔషధము. అ దాన్ని, ధాతుపుష్టిని త్వరలో చేకూరుస్తుంది.

అబలా-బంధబ్ జోగ స్త్రీల వ్యాధులకు ప్రశస్తమైంది

అధ్యక్షు-డాక్టర్ జోగేంద్రనాథ్, ఎం. ఏ. ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. పి. ఎస్. (లండన్) ఎం. పి. ఎస్. (అమెరికా), లోగడ భగల్పూర్ కాలేజీలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

కోరువారికి ఔషధ నిర్ణయము, క్యాటలాగు ఉచితము.

సాధనఔషధాలయ-ఢాకా

ప్రశస్తమైన, ఆయుర్వేదౌషధముల తయారుచేయువారు.
బ్రాంచీలు, ఏజన్సీలు:-ఇండియాలో అంతటను, విదేశములలోను కలవు.
17-ఏ, బ్రాడ్వే, మద్రాసు : లస్కార్ మహాల్, పైసూరు.

వసంతకుసుమాకరం.

మధుమేహము (DIABETES), అతిమూత్రము, నాచకురుపులు, శుక్లనష్టము మొదలగు వ్యాధులకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము.
తులం రూ. 20.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు, ఆలమూరు పోస్టు, తూర్పు గోదావరి.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.
కేటలాగు ఉచితము.

WANTED

CLERKS

FOR THE ROYAL INDIAN NAVY, THE INDIAN ARMY & THE INDIAN AIR FORCE

GOOD PAY

VALUABLE TRAINING

Fine opportunities occur in the Royal Indian Navy, the Indian Army and the Indian Air Force for clerks and storemen.
Minimum pay all grades Rs. 60 p.m. rising in certain cases to Rs. 300 p.m. plus free Food, Clothing and Accommodation. Generous expatriation allowance for overseas service.
Rapid promotion possible for efficient men with considerable increases in pay.

INITIAL TERMS OF SERVICE

Duration of War and up to 12 months thereafter subject to proviso that individual's services are so long required.
All candidates must be prepared to serve Overseas if required to do so.

QUALIFICATIONS

Age 17½ to 41 years - Physically fit.
Matriculates or men up to Matriculate standard.
Able to read English and write it legibly.
Previous office experience and ability to use a typewriter desirable.

APPLY TO THE NEAREST
TECHNICAL RECRUITING OFFICE

AHMEDABAD—Lal Darwaza, Mirzapur Road.
AMBALA CANTT.—31, Alexander Road, Near Butchery.
BANGALORE—Cornwallis Barracks, Trinity Road.
BELGAUM—Old Telegraph Office, Bungalow No. 39.
BEZWADA—Congress Office Road, Governorpet.
BOMBAY—Esplanade Maidan (North), Dhobi Talao, Bombay No. 1.
CALCUTTA—3, May Road, Hastings.
CAMPBELLPORE—Opposite Supply Depot.
COIMBATORE—Trichy Road.
DELHI—No. 1, Lothian Road, Kashmere Gate.
HYDERABAD—Bungalow No. 12, Near Bhai Band Club.
JHELUM—Jada Road.
JULLUNDUR CANTT.—1, Cantonment.
KARACHI SADDAR—10/1, Fowler Lines.
LAHORE—22, Davis Road.
LUDHIANA—Sheepshank Road.
LUCKNOW—Eastern Area, Hazratganj.
MADRAS—Pudupet Lines, Pudupet, Mount Road, P.O.
NARAYANGANJ—Tan Bazar Road.
NAGPUR—Assembly Rest House.
PATNA—Exhibition Road.
PESHAWAR CANTT. — Jamrud Road.
POONA—Staunton Road.
QUETTA—C/o The Administrative Commandant.
RAWALPINDI—125, Market Road.
SARGODHA—No. 2, Civil Lines.
SIALKOT—Krishna Lodge, Near Bhed Nala Bridge, Kachehry Road.
TRICHINOPOLY—Madura Road.
TRIVANDRUM—Railway Station Road.



వాణ్ణి ఘాటైన దెబ్బకొట్టి రూపు మాపాలి
అందుగాను
గవర్నరు యుద్ధనిధికి చందాల నిచ్చి
ఎక్కువ
విమానాలను
టాంకులను
తుపాకులను
చేర్చండి.

Space kindly donated by—MESSRS BURMAH SHELL CO., LTD., MADRAS.

ప్రతివారికి అవకాశం వుంది

గడచిన సంవత్సరాల్లో ఆదా చేయటానికి అతి జాగ్రత్తతో మీరు పన్నిన మార్గాలన్నీ తారుమారైనా ఫరవాలేదు.

ముందు ఏది లేక పదిహేను సంవత్సరాలవరకు డబ్బు గడించటానికి శక్తిగల ప్రతివారు ఆర్జన ఎంత తక్కువగావున్నా సరే, రానున్న వృద్ధాప్యానికి భయపడ నక్కరలేదు. వారిసంపాదన బహు కొద్దిగావున్నా జీవితంలో ఆర్థికసాఫల్యమును పొందుతారు. మేము పన్నిన పాలసీమార్గాలే వాటిని ఋజువుపర్చుతాయి.

ఇండియాలో, మిలిటరీకి సంబంధించనట్టి యితర ఉద్యోగులకు, జారీచేసిన, అన్నిపాలసీలు యుద్ధము తదితర అపాయము లన్నిటికి రక్షణయొసగును. అడనపు ఛార్జీ యేమి లేకుండానే పాలిసీలు జారీ చేసిన తక్షణమే యీ రక్షణ అమలులోకి వస్తుంది.

యునైటెడ్ ఇండియా ప్రావిడెంట్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్,
'యునైటెడ్ యిండియా లైఫ్ బిల్డింగ్'
ఎస్ప్లనేడ్, మద్రాసు.



హిందూ దేశములోని బలహీన జనులకు

ఒక సుప్రసిద్ధ డాక్టరు సలహా

ఇండియాలోని జనులు ఇతర దేశీయుల కంటె, బలహీనత, ధాతుపుష్టి లోపించుట మొదలగు వ్యాధులచే మిగుల బాధపడుచున్నారు. వ్యాపారులు తమ ప్రకటనలచే జనులను ఆకర్షించి తమ మందులచే వారి ఆరోగ్యమును పోగొట్టెదరు. ఇటువంటి ప్రకటనలను చూచి, మీ ఆరోగ్యమును ధనమును పోగొట్టకొనకుడు. హిందువులయొక్క బలహీనత మొదలగు వ్యాధులను పోగొట్టి, ధాతుపుష్టి కలిగించుటకు, ఆయుర్వేద యూనాని వైద్యనిపుణులు ఒక అమూల్యమైనమందును కనిపెట్టిరి.

ఈ మందును ఉపయోగించుటవలన వేలకొలది మంది కోలుపోయిన యౌవనమును మరల పొంది సుఖజీవనము గడుపుచున్నారు. ఇదివరకు డాంబిక ప్రకటనలమూలముగ ధనము ఆరోగ్యము పోగొట్టుకొన్నవారు యిప్పుడైనను ఆరోగ్యమును సంపాదించి సుఖజీవనము చేయుడు.

ఏడుదినములలో మరల ఆరోగ్యమును పొందుట ఎట్లు?

ఏడుదినములలో యౌవనవీర్యశక్తులను పొందుట ఒక వింతయైన విషయము. అయితే యీకాలములో కొన్ని ఆహారనిబంధనలు అనుసరించవలయును. ఈ విధమైన చికిత్సను పొందువారు నిబంధనలను తప్పక అనుసరించవలయును.

పై చికిత్సను ఆరంభించిన నాల్గవదినమునుండి మీలో క్రొత్త బలము కలిగినట్లు తెలియును. ఏడవదినము పరిపూర్ణారోగ్యమును బలమును పొందినట్లు తెలియును.

ఈ చికిత్సకు రెండుమందులు ఉపయోగించవలయును. ఒకటి సేవించుటకు మరొకటి పైపూతకు. యీరెండు మందుల పేరు "రేజూవిన్".

ఈ మందును మొట్టమొదట సేవించినవెంటనే మీలో క్రొత్తశక్తి గలుగును. పైకి మందును పూసినవెంటనే యింద్రియమునకు వీర్యశక్తి బలము చేకూరును.

పై మందులకు యింకను అనేకవిధములైన గొప్పగుణములు గలవు. ఆరోగ్యవంతులు దీని ఉపయోగించినయెడల పూర్ణయౌవనమును బడయగలరు. "మా "రేజూవిన్" ఒకవారములో పూర్ణబలమును యివ్వనియెడల, ఖరీదువాపసు చేసెదము" అని గ్యారంటీ యిచ్చెదము.

ఏడురోజుల మందువెల రూ. 5/- తపాలచార్జి రు 0-8-0 ప్రత్యేకం.

మరా:—ఆహారనియమములు సరిగా అనుసరించువారికి మాత్రమే పై మందు పంపబడును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలయును.

Address:
The Manager,
AKSIRI DWAKHANA (A.P.M) KALANMAHAL, P.B.41, DELHI.

ఈశ్వర్సు

గనోక్వెల్
అన్నిసెగలను తగ్గించును.
24 గంటలలో గుణము.
పత్యం లేదు.

రత్నపురుషలేహ్యం
నూరుసంవత్సరములనుండి ప్రసిద్ధికెక్కినది.
బలము, రక్తము, వీర్యవృద్ధిచేయును.

నకలు మందులు చూచి మోసపోకుడు.
"ఈశ్వర్సు" మరువకుడు. అన్నిషాపులలో దొరకును.
ఈశ్వర ఫార్మసీ, పి. బి. 127, మద్రాసు.

సింధుమంత్రి ఇంటిఎదుట బాంబుప్రేలుడు

బొంబయి హైకోర్టులో బాంబులు

ఉత్కళ అసెంబ్లీ సభ్యుని అరెస్టు

(అసోసియేటెడ్ ప్రెస్)

కరాచీ, అక్టోబరు 27:—

సింధు కొత్తమంత్రివర్గంలో వ్యవసాయ శాఖాధికారిగా వున్న హిందూ మంత్రి డాక్టరు హేమందాసుగారి యింటివద్ద వక బాంబు పేలింది. దాని నెవరో అక్కడ కాపలివున్న పోలీసుకనిస్టేబుమీద వేశారు. బాంబు పేలడంవల్ల కనిస్టేబుకు గాయాలు తగలలేదు. మంత్రి యింటికి కూడా నష్టంకలుగలేదు. పోలీసుఆఫీసరు లక్కడికి వచ్చారు. దర్యాప్తు జరుగుతూవుంది.

మంత్రిప్రకటన

దీనిగురించి డాక్టరు హేమందాసుగారిలా చెప్పారు:—

"నిన్నరాత్రి 10 గంటలకు నాయింటివద్ద రోడ్డుమీదబాంబు పేలింది. కనిస్టేబు వెంటనే వకపక్కకు దుమికినందున అతనికి అపాయం కలగలేదు. నేనీలాటి దౌర్జన్యములకు భయపడి మంత్రిపదవికి రాజీనామా నియ్యను. నేను నావిధిని నెరవేరుస్తూనే వుంటాను.

ప్రధానమంత్రిప్రకటన

సింధు కొత్త ప్రధానమంత్రి సర్ ఘులాం హుస్సేను హిదాయతుల్లాగారు బాంబు పేలుటను గురించి యీలాగు వక ప్రకటన చేశారు:—

"నిన్నరాత్రి హిందూమంత్రి యింటివద్ద యెవరో బాంబువేశారు. ఇటువంటి దౌర్జన్యములవల్ల సింధు రాష్ట్రానికంతటికిన్నికూడా చాలా నష్టం కలుగుతుంది. వీటికి భయపడి మా మంత్రివర్గంవారెవరున్ను రాజీనామాలనియ్యరు. సింధుదేశంలో యువజనులు యితరుల దురోద్భవలను విని యిటువంటి అకార్యములను చేస్తే ఆ అపఖ్యాతి యువజనులకే కలుగుతుంది.

హిందూమంత్రి గోకుల్దాసుగారి యింటి ఆవరణలో బాంబు

ఈవాళ పొద్దున్న 10 గంటకు మరి వక హిందూ మంత్రి రాయిసాహెబు గోకుల్దాసుగారి యింటి ఆవరణలో వక బాంబు కనబడ్డది.

మునిసిపలు విశ్రాంతిమైదానంలో బాంబు

మంత్రి గోకుల్దాసుగారి యింటికి చేరువగా వున్న మ్యునిసిపాలిటీవారి విశ్రాంతిమైదానంలో యీవాళ పొద్దున్న మరివక బాంబు కనపడ్డది. ఇవి రెండున్ను పేలలేదు. పోలీసువారు వీటిని తీసుకొనిపోయారు. ఇవి మూడున్ను నాటుబాంబులే.

మంత్రుల యింటివద్ద పికెటింగు అరెస్టులు

ఈవాళ హిందూమంత్రుల యిళ్లవద్ద పికెటింగు చేసినందుకు 20 మంది స్త్రీలను పోలీసువారు అరెస్టుచేశారు. మరికొంతమంది పురుషులనుకూడా అరెస్టుచేశారు

ఇది నేరముకాదని మేజస్ట్రేటు నిర్ణయం

మంత్రి హేమందాసుగారి యింటివద్ద పికెటింగు చేసినందుకు 20 మందిమీద పోలీసువారు సిటీ మేజస్ట్రేటుకోర్టులో కేసు చేశారు. మేజస్ట్రేటు మంత్రివద్దకు వచ్చి చూశాడు. అక్కడ యిద్దరు మాత్రమే మంత్రియింటిగుమ్మంవద్ద నిలబడివున్నారు. మేజస్ట్రేటు కోర్టుకు వచ్చి యీలాగు తీర్పు చెప్పాడు.

"మంత్రి యింటిగుమ్మంవద్ద యిద్దరు మనుష్యులు నిలబడి వున్నంతమాత్రం వల్ల అది నేరం కాదు." మేజస్ట్రేటు 20 మంది నికూడా విడుదలచేశాడు.

మహారాష్ట్రం:

మెయిలుట్రెయినులో బాంబు

పూనా, అక్టోబరు 27:—

హుబ్లినుంచి పూనా వచ్చే మెయిలు ట్రెయిను యీవాళ పొద్దున్న నీరా రైలు స్టేషనుకు రాగానే ఆట్రెయినులో ఒకబండిలో వకనాటుబాంబు పేలినది. ముగ్గురికి గాయాలు తగిలాయి.

ట్రెయినును పడగొట్టుటకు ప్రయత్నం

ఈనెల 21వతేదీని ఇ. ఐ. రయిల్వేలో వక ట్రెయినును పడగొట్టుటకు కొందరు రయిలుమార్గమున కడ్డంగా యినుప కంచెల స్తంభాలను పెట్టారు. రయిల్వేవారు వెంటనే కనిపెట్టి వాటిని తీసేసినందున ట్రెయినుకు ప్రమాదం కలగలేదు.

పోలీసువారిని నిరోధించుట

పూర్నియాజిల్లాలో పాపసీలో యీనెల 11వ తేదీని పోలీసు సబుయిన్స్పెక్టరు కొందరిని అరెస్టుచేశాడు. ప్రజలు వారిని విడిపించారు. సాయుధ పోలీసుదళంవారు వచ్చి తుపాకులను కాల్చకుండానే ప్రజలనుతరిమేసి అరెస్టుచేయబడినవారిని తీసుకొనిపోయారు.

ఈ జిప్టు యుద్ధం

(1-వ పేజి తరువాయి)

మీద నిరంతరముగా బాంబులువేసి శత్రుసేనలను సకల విధముల చీకాకుపరచుచున్నవి.

నేటిదినము 16 శత్రువిమానాలు యుద్ధరంగములో పడగొట్టబడెను. 30 శత్రువిమానాలు పూర్తిగా చెడగొట్టబడెను. ఎల్ అలామీన్ బాకుదక్షిణంగా 4 శత్రువిమానాలు అమెరికను విమానాలచే పడగొట్టబడెను. మిత్రవిమానాలన్నియు భద్రంగా తిరిగివచ్చెను. ఉత్తర యుద్ధరంగంలో శత్రువుల మోటారు శకట శ్రేణిపై చాలా బాంబులు వేయబడెను. అవి తగులబడెను.

టోబ్రూకువద్ద శత్రుటాంకరు విధ్వంసము

టోబ్రూకువద్ద శత్రువుల పెట్రోలు రవాణానావపై బాంబులు వేయబడెను. అది పూర్తిగా తగులబడెను. ఒక శత్రునావల ముఠాలో వచ్చుచున్న వర్తకనావపై టార్పెడోలు బాంబులు నిన్న వేయబడెను. అవి తుత్తునియలయ్యెను. అచట జరిగిన విమానపోరాటంలో రెండు శత్రువిమానాలు పడగొట్టబడెను.

జర్మను విమానబలము ఎక్కువగా ప్రయోగింపబడుట

లండను, అక్టోబరు 27:—

రూటరు సైనికవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

బ్రిటిషుసేన యీజిప్టులో మందంజవే యుటయేగాక, శత్రువుకు అంతకంతకు యెక్కువగా ఒత్తిడికలుగజేయుచున్నది. ముందుకు కొన్ని బ్రిటిషుసేనలు చొచ్చుకొని పోవుచునే యున్నవి. జర్మనులు మాటుపెట్టిన మందుగనులను బ్రిటిషు సాపర్లు ధ్వంసం చేయుచునేయున్నారు. బ్రిటిషు విమానదళము యెక్కువగా యుద్ధరంగములో ప్రయోగింపబడుటవల్ల జర్మనులు కూడా విశేషంగా తమ విమానబలమును యుద్ధరంగమునకు రప్పించవలసిన అగత్య మేర్పడుచున్నది. శత్రువిమానాలు యెక్కువగా వచ్చినకొలదిన్నీ మిత్రవిమానాలకు సమృద్ధిగా పని లభించుచున్నది. ఒకటి రెండు రోజులలో యీవిమాన సంఘర్షణ ఫలితము కన్పించగలదు.

ఉత్కళం:

అసెంబ్లీ సభ్యుని అరెస్టు ప్రభుత్వ ప్రకటన

కటకం, అక్టోబరు 27:—

అంగఁలో కోర్టువద్ద పికెటింగు చేసినందుకు ఉత్కళ అసెంబ్లీ సభ్యుడు డాక్టరు కృపా సింధుభక్తగారిని అరెస్టుచేశారు.

మొత్తం అరెస్టులసంఖ్య

ఉత్కళంలో అల్లరులు ప్రారంభమైనది మొదలు నేటివరకు మొత్తం 779 మందిని అరెస్టు చేశారు. వీరిలో 281 మందిని విచారణ లేకుండా డిటెయిను చేశారు. 28 మంది లో ను అసెంబ్లీ సభ్యులు 17 మంది కూడా వున్నారు. వీరిలో యిద్దరు కొత్తగా యెన్నుకోబడిన వారు. సెక్యూరిటీఖైదీలు సెలకొకసారి తమ బంధువులతో మాటలాడుటకు అనుమతి యియ్యబడెను." అని నేడు పత్రికాప్రతినిధులసభలో ఉత్కళ ప్రభుత్వప్రతినిధి చెప్పాడు.

బొంబయి:

హైకోర్టులో రెండు బాంబులు

బొంబాయి, అక్టోబరు 27:—

అక్టోబరు సెలవుల నిమిత్తం బొంబాయి హైకోర్టు యిప్పుడు మూయబడి వున్నది. నిన్న సాయంకాలం నాకరువక్కగదినివూడుస్తూ వుండగా రెండుచిన్నడబ్బాలు కనపడ్డాయి అతడు పోలీసువారికి తెలియజేశాడు. అవి రెండున్ను బాంబులే. అందులో వకటి అదివరకే తగులబడింది. రెండవది పేలలేదు. వాటిని పోలీసువారు తీసుకొనిపోయారు.

సింధురాష్ట్రం:

డాక్టరు వతున్మలుగారికి శిక్ష

కరాచీ, అక్టోబరు 27:—

వెంటనే కరాచీనుంచి వెళ్లిపోవలెనని కరాచీ జిల్లా మేజస్ట్రేటు నోటీసు పంపినా కూడా వెళ్లిపోనందున డాక్టరు వతున్మలు గారికి రెండేళ్లు కఠినశిక్షయున్ను రు 200 లు జుర్మానాయున్ను వేయబడెను.

గుజరాతు:

బార్డోలీలో బాంబుప్రేలుట

అహమదాబాదు, అక్టోబరు 27:—

బార్డోలీలో ఒకరియింటి వీధి వసారాలో ఒక నాటుబాంబు పేలింది. ఎవరికీ గాయాలు తగులలేదు. అని నేడు సూరతులో ప్రతాప పత్రికలో ఒకవార్త వెలువడింది.

భారతదేశ స్వపరిపాలనము

వెంటనే రాయబారములు ప్రారంభింపవలెను

ప్రధానికి కెనడాలో ముఖ్య పార్టీ సూచన

లండన్, అక్టోబరు 28:—

ఇప్పుడు, యుద్ధానంతరము గూడ భారతదేశమునకు స్వపరిపాలన యొసంగుటకై మిత్రమండలి దేశముల ద్వారా రాయబారములు ప్రారంభింపచర్య గైకొనవలెనని, కెనడా రాజకీయ పార్టీలలో ముఖ్యమైన దగు కో ఆపరేటివ్ కామన్ వెల్తు ఫెడరేషను వారు ప్రధాని మెకెంజీకింగుగారిని కోరిరి.

మరల రాయబారములను ప్రారంభించుటకు ప్రాతిపదికగా కెనడా కామన్వెల్తులో సదరు పార్టీ నాయకుడను కోల్డువెల్ గారు ఈ క్రింది సూచనలు గావించిరి:—

మిత్రమండలి పక్షమున వ్యవహరించు ఒక కమిటీ ఈ రాయబారములను సాగింపవలెను. కాంగ్రెసువారు శాసనోల్లంఘనోద్యమము సాగింపరాదను మరతుపైనను, ప్రభుత్వమువారు నిర్బంధ విధానము మానుదురను మరతుమీదను కాంగ్రెసునాయకులను వెంటనే విడుదలచేయవలెను. రాయబారములు సాగింపవలెనని ఇట్లు విడుదలచేయబడిన కాంగ్రెసునాయకులను కోరవలెను. ఇప్పుడు యుద్ధానంతరము గూడ భారతదేశమునకు స్వపరిపాలన మంగీకరించు సిద్ధాంతముపై ఈ రాయబారములు జరుగవలెను. దురాక్రమణ తత్పరులైన అక్షరాజ్యములవారి నోడించు ఉద్దేశ్యమునకును ఈ రాయబారములకును లంకె యేర్పరుపవలెను. మిత్రమండలివారి విజయమున కవసరమగు ప్రత్యేక మరతులన్నిటిని ఉభయులు, పరస్పరాంగీకారముపై నిర్ణయించుకొనవలెను.

సముద్రాధికారం ముఖ్యము

అప్పుడు రెండుగాదు యెన్నోరంగాలు యేర్పడవచ్చు

అమెరికా నౌకాధిపతి అభిప్రాయం

లండను, అక్టోబరు 28:—

యూరోపులో నున్న అమెరికా నౌకాధిపతి అడ్మిరలు స్టార్కు బుధవారం అమెరికాకు నేవీడే రేడియో ప్రసంగంచేస్తూ, సముద్రమార్గాలలో ఆటంకం లేకుండా ఉంటే రెండుగాదు, మూడుగారు యెన్నైనా రంగాలను యేర్పాటు చేయవచ్చునని చెప్పెరి.

సముద్రాధికారం కావలసిందే కాని అది ఒక్కటి ఉంటేనే విజయంరాదు. అయినా అందువల్ల ముఖ్య యుద్ధరంగాలకు మనుష్యులను, యుద్ధసామగ్రిని పంపవచ్చు. శత్రువు నడ్డకు మనమైనా పోతాము. శత్రువు మన దగ్గరకైనా వస్తాడు."

మద్రాసు హైకోర్టు:

కొరడాదెబ్బల శిక్షనే రివిజను

పిటిషను కొట్టివేయబడుట

(న్యా॥ బైయర్సు)

సైదాపేట సబుడివిజనల్ మేజస్ట్రేటు సెప్టెంబరు 3 వ తేదీన ఎలెక్ట్రిక్ ట్రెయినుపై రాళ్లు విసరిన టి. ఆర్. తాతాచారి అనే ముగ్గురు విద్యార్థులకు భారతరక్షణ నిబంధనలక్రింద ఒక్కొక్కరికి 15 చొ॥న దెబ్బలు శిక్ష విధించినదానిపై వారు దాఖలు చేసుకున్న రివిజను పిటిషనును న్యాయమూర్తి కొట్టివేసెను.

న్యాయమూర్తి పిటిషనును కొట్టివేయుచూ సదరు కేసులో విచారణ శిక్ష జరిగిపోయినపనియూ, వైస్రాయి ఎమర్జెన్సీ పవర్సుయాక్టు ఆరునెలలపైన హెచ్చింపబడినందున పిటిషనర్ల ఆక్షేపణ సవ్యముగా దనియు, సాక్ష్యము మాట ఎట్లున్నప్పటికీ ముద్దాయిల స్టేటుమెంటును తర్కించినవారు నేరస్థులే అని లేలుచున్నదనిరి.

శ్రీ వి. టి. రంగస్వామయ్యంగారు ముద్దాయిల తరపున వాదించిరి.

ధవళేశ్వరంలో కలరా

రాజమండ్రి, అక్టోబరు 24:—

రాజమండ్రికి నాలుగుమైళ్లు దూరములో వున్న ధవళేశ్వరము గ్రామములో కొద్దిగా కలరా ప్రారంభించినట్లును నలుగురకు కలరా సోకి, ఇరువురు మరణించిరనియు తెలియుచున్నది.

ఈ కారణముచే ముందుజాగ్రతకొరకు రాజమండ్రి స్థానిక ఆరోగ్యశాఖాధికారి జి. సి. సుదర్శనం నాయుడుగారు ధవళేశ్వరంనుండి వచ్చేజనులకు ఇనాక్యులేషను ఏర్పాటుచేసి రాజమండ్రి సినీమాల మూడు గంటల ఆటలను ఆపుచేయించిరి. (స్వ. వి.)

కర్నూలు జిల్లాబోర్డు రద్దు

మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు

మద్రాసు, అక్టోబరు 28:—

కర్నూలుజిల్లాబోర్డును 6 నెలలపర్యంతం రద్దుచేయుచు మద్రాసుప్రభుత్వంవారు ఒక ఉత్తరువును ప్రకటించిరి.

కాంగ్రెసునాయకుల నిర్బంధమునకు అసమ్మతి సూచకముగ జిల్లాబోర్డు అధ్యక్షుడు ఆగస్టు 13 వ తేదీన బోర్డు కార్యాలయమును మూసివేయనియు, అధ్యక్షునిచర్యను బోర్డుసభ్యులు అక్టోబరు 3 వ తేది సమావేశంలో ఆమోదించిరనియు ఆకారణంవల్ల బోర్డు రద్దుచేయ బడినదనియు తెలుపబడినది.

భగవద్గీత - బైబిల్ - కొరాను

క్లాత్	రూ. 4-8-0
శ్రీ కృష్ణావతారము	,, 2-0-0
మహాపురుషుల జీవితములు	,, 2-8-0

మూడు ఒకేసారి కొనువారికి రు. 6-8-0
పోస్టేజి వేరు. రు. 1-6-0.
వి. వి. రత్నశర్మ, దుర్గాగ్రహారం, బెజవాడ.

బవిహాస్టు తిరిగి ప్రారంభమౌతుంది. సెప్టెంబరు (రిజిస్టర్డు) ఒక్కరోజులో ఎలిస్టును దక్కపర్చును, ఎంతకాలంక్రితం నిల్చినా ఫర్వాలేదు. గర్భనిరోధానికి నిశ్చయమైన మందు. రూ. 2-8-0. జాబులు ఇంగ్లీషులో వ్రాయుకోండి.
Dr. B. K. BHADURY, Sirajganj. (Bengal) B. A. R.

కుష్టు, బొల్లి వగైరా
మేహవ్రణములు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

దంపతుల అన్యోన్య ప్రేమ

సువాసనగల సెంటు (Magic Scent)

ఇంతవరకు విని కని యెరుంగని నూతన పరిశోధన. ఇది ఒకవిధమైన సెంటు. దీనిని వాసన చూచినచో మీ భార్య మీపై అత్యంతాసక్తి గలదై యుండును. మీ భార్య గాని భర్తగాని మిమ్ము బాగా ప్రేమింపవలె ననుకొన్నచో దీనినివాడిన చాలును. ఎల్లప్పుడు మీకు విధేయులై యుందురు. దీనికి కారణము యిది ప్రేమవ్యామోహమును రేకెత్తించును.

బుడ్డి ఖరీదు రు. 1-15 పోస్టేజి 8 అ. వేరు. 2 బుడ్లు కొనువారికి పోస్టేజి ఉచితం B(2-118)
SHRI ANAND SWAMI, Post Box 61, (A.D.M.) LAHORE.

బర్మా ప్రభుత్వము

రైల్వే డిపార్టుమెంటు

బర్మా రైల్వేలపై క్లెయిములు

ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, బర్మా ఖాలీచేయక పూర్వము బర్మా రైల్వేలకు, సరఫరాచేసిన సరకులకు, చేసినపనికి, చేసిన సర్వీసులకు, లేక స్వంతదారుని పూచీపై గాకుండా రవాణాచేసిన కోచింగు కాలేజికి, లేక గుడ్సు ట్రాఫిక్కుకు సంబంధించిన బిల్లులు చెల్లింపబడక ఎవరికైన వ్యక్తులకు గాని ఫరములకు గాని కంట్రాక్టర్లకు గాని బాకీ యున్నయెడల సదరు క్లెయిములన్నియు 1942 సం॥ అక్టోబరు 31-వ తేదీ లోపుగా బర్మా రైల్వే అకౌంట్లు కంట్రోలరు, టెలిగ్రాఫ్ బిల్డింగు, సిమ్లాకు, దాఖలు చేసుకొనవలెను.

2 ప్రతి క్లెయిముతో, సాధ్యమైనంతవరకు, ఒరిజనల్సు, లేక బిల్లుల డూప్లికేటు కాపీలు, పర్చేజి ఆర్డర్లు, డెలివరీ నోట్సు, సరకులు, పార్సిలు, లేక లగేజి రసీదులు, బిల్సు ఆఫ్ లేడింగ్, అగ్రిమెంటులు జతపర్చవలెను.

3. ఇదివరకే క్లెయిములు దాఖలుచేసుకుని, అవి అందినట్లు రశీదులు వచ్చిన వారు తిరిగి దాఖలు చేసుకొన నక్కరలేదు.

సిమ్లా 22-9-1942

సెక్రెటరీ, బర్మా ప్రభుత్వము, రైల్వేశాఖ, సిమ్లా.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.